
# బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా మజిలీ కథలు

కె.వి.యస్.శర్మ



**ఉపోద్ఘాతం**

ఇండియాలో ఉన్న బ్రెయిన్లన్నీ పై దేశాలకి షికార్లెళ్తున్నాయని ఈ మధ్య దేశంలో చాల దుమారం రేగుతోంది అయితే షికార్లెళ్లేవన్నీ బ్రెయిన్లు కావని వెళ్ళనివి కాక పోలేదని కొందరంటున్నారు. ఇవి బ్రెయినవటానికి ప్రయత్నించి చేత కాక క్లాగ్ అయిపోయిన బ్రెయిన్ల స్వంతదార్ల కిట్టని మాటలని మొదటి వర్గం వారంటున్నారు.

ఏది ఎల్లా అయినా బ్రెయిన్ల జాతి అభివృద్ధి చెందటానికి సరియైన వాతావరణం లేదంటారు ఇండియాలో. ఆ సరిగ్గా లేని వాతావరణాన్ని చిత్రించడాని కిందులో ప్రయత్నం జరిగింది. తెలుగువాళ్ళ కతిశయోక్తులంటే ఇష్టం కనుక అవి కొన్ని అక్కడక్కడ ఇందులో వాడబడ్డాయి గాని పూర్తిగా కాదు. దేశంలో సర్వసాధారణంగా కనిపిస్తున్నవి వినిపిస్తున్నవి మాత్రమే వ్రాశాను గాని ఎవరినీ మనస్సులో పెట్టుకుని వ్రాయలేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

**కథా ప్రారంభం**

సిద్దయ్యగారికి వోవం దెకరాల మాగాణి, పంచాయతీలో పలుకుబడి, మంత్రులతో స్నేహాలు కాకుండా మణి అనే చిన్నది, గోపన్న ఉరఫ్ గోపాల్రావ్ అనబడే మేనల్లుడు ఉన్నారు. పొలంలో స్వంత వ్యవసాయం చేస్తున్నా ఆయన రాజకీయాల్లో స్వంత వ్యవసాయం చెయ్యడు. ఆయన గెల్చినోడి పార్టీ. అందుకని తనకి పార్టీలెస్ డెమోక్రసీ అంటే ఇష్టమని తను శ్రీ గోరా శిష్యుడినని చెప్పుకుంటాడు. అవతలవాడి పక్షమే మాట్లాడుతూ తనమాట నెగ్గించుకోటం ఆయన ప్రత్యేకత. ఆయన పబ్లిగ్గా ఒప్పుకోని మరో సుగుణం ఆయన, వయస్సులో ఉన్న ఆడపిల్లల కష్టాలు చూసి ఓర్చుకోలేడు.

ఇంత గొప్పవాడికున్న జీవిత ధ్యేయాలు రెండేరెండు. అందులో మొట్టమొదటిది గోపన్నకి మణిని కట్టబెట్టి వృద్ధాప్యంలో వాళ్ళదగ్గరుంటూ మనవల్ని తనంతటి వాళ్ళనుగా చెయ్యటం. రెండోది తన మేనల్లుణ్ణి కూతుర్ని ఫారిన్ పంపించటం. ఈ మధ్య వాళ్ళెదురింటి సుబ్బయ్య మాటల్లో సందర్భం లేకుండా మాటిమాటికి 'మా అల్లుడీ మధ్య ఫారిన్ వెళ్ళినప్పుడు' అంటూ అల్లుణ్ణి జబ్బట్టుకుని లాక్కొస్తుంటే సిద్దయ్యకి తలకాయ నొప్పిగా ఉంటోంది. కాని బయటికి మాత్రం, 'అప్పుడేమైంది' అని అడుగుతాడు. మరి రేపు తన కూతురు అల్లుడువెళ్తే తనకి మాత్రం శ్రోత కావద్దూ! అప్పుడు సుబ్బయ్యెక్కడికి పోతాడు! పైగా అందరిలో సుబ్బయ్యల్లుడు ఫారిన్ వెళ్ళొచ్చాడు అని సిద్దయ్య గొప్పగా చెప్పుకున్నట్టు నటిస్తాడు. ఇది

గోపన్న వెళ్ళొచ్చేటప్పటికోసం వేం చదువుచెయ్యటం అన్నమాట.

అయితే సిద్దయ్య తాలూకు రెండవ కొడుకైన గోపన్నకి కథాకాలం నాటికి నవత్రపాయింలేదు. గోపాల్రావ్ చదువంతా పదహారేళ్ళు తెలుసువాడి పద్ధతిలో జరిగింది. లయిదో ఫారమ్‌లో కాంపోజిట్ మేథమేటిక్సెందుకు తీసుకున్నాడో అతనికి తెలియదు. ఎస్సెల్సీ పాస్ అవగానే అందరు ఏం చదువుతావని అడిగినప్పుడు అందరిలాగా ఐయ్యేయస్, ఇంజనీరింగ్, మెడిసిన్ అని చెప్పకుండా పీ.యు.సి అన్నాడు. 'ఆపైన' అంటే 'ఏం చెప్పాలో తెల్లాగుంటా యో పరిస్థితి' అన్నాడు. అదయ్యాక తన తక్షణ కర్తవ్యం బి.యస్సి అని నిర్ణయించుకున్నాడు. అది చదివాక ఏం చెయ్యాలో అందులో చేరినప్పుడు తనకి తెలియదు. అదయ్యేటప్పటికి ఉత్త బియస్సి ఎందుకూ పనికి రాదని అందరు అంటె ఎమ్మెస్సి చదివాడు. అదయ్యాక ఐయ్యేయస్ అరవ్వాళ్ళకి తప్పితే వస్తువు లేదని తను పి. హెచ్. డి. చేయాలనుకున్నాడు. అదయ్యాక ఏం ఉద్యోగం వస్తుందో అసలు వస్తుందో రాదో కూడా గోపన్నకి తెలియదు. కాని గోపాల్రావ్ పి. హెచ్. డి. చెయ్యడానికి నిర్ణయించుకున్నాడు.

సిద్దయ్యోరోజు 'పెందరాళే పెళ్ళి చేసుకుని ఫారెన్ వెళ్ళొచ్చేయి గోపన్నా' అన్నాడు.

'నేను వెళ్ళను. పి.హెచ్ డి. అయితే గాని పెళ్ళాడను' అన్నాడు గోపన్న.

ఈ దెబ్బకి సిద్దయ్య సిద్ధంగా లేడు. అందువేత ఆయన ప్రదేశం తొక్కొస్సి ... 'అల్లాగైతే మావాడి ... చేసేదేం. నా అల్లుడు ... ఉండాలి. కనీసం ... వెళ్ళాలి. అల్లాంటి ...' అన్నాడు.

గోపన్నకి మనసులో చాలా ఇష్టం. ... ఈ కాలేజీ మావ ... ఎక్స్ప్లాయిట్ చేస్తుంది ... లేదు. ... తెలుగు సినిమాలు చూసాడు. ... నాకెక్కడావేం చేస్తాడో గుర్తు చేసుకున్నాడు. అప్పైన 'నీ ఇష్టప్రకారమే కానీ మావయ్య' అన్నాడు. సిద్దయ్యమొహంలో వెయ్యి దీపాలు వెలిగిపోయాయి.


'మణికి మంచి సంబంధం వెదుకుదాము. నీ ఆశలకి అడ్డురాకుండా ఏకు అడ్డురాము' అని లాపీగా పూర్తిచేసాడు గోపన్న. వెయ్యి దోళ్ళు వెలిగాయి సిద్దయ్య మొహంలో వెయ్యిదీపాలు ఆర్పేసుకున్నాడు. ఆయన తన పొరపాటు గుర్తించాడు.

'ఏదో మాటవరుస కన్నాను. నేనెప్పుడిని మధ్య, మణికి వరుడ్ని నిర్ణయం చెయ్యటానికి? అది నిన్ను అప్ప చేసుకోదు. పైగా మీ అమ్మ చచ్చిపోయే టప్పుడు నేనుచేసిన ప్రమాణం...దాని మాటేమిటి... అది సరేగాని అడ్డమైనవాడు ఫారిన్ వెళ్తామని పేచీలు పెడతారే నువ్వెళ్ళనంటావేం విడ్డూరం!' అని రాజీకి వచ్చాడు సిద్దయ్య.

'అందరు పెద్దవాళ్ళు ఫారిన్ వెళ్తే పిల్లలు చెడిపోతారని వెళ్ళొద్దంటే నువ్వు, అందులో పిల్లనిమ్మని ఉద్దేశం ఉన్నవాడివి నన్ను ఫారిన్ తరిమేస్తున్నావేమిటి మావయ్యా!' అని పొగడేసాడు గోపన్న.

'హార్నీ! నువ్వు ఫరవాలేదురా! నీకూ తెలివి తేటలున్నాయి! మరి ఇండియాను పట్టుకుని వేళ్ళాడ్తావేమిరా? ఇండియాలో ఏముంది.'

'ఇండియాలో ఏం లేదు. నిజమే




అందుకనే ఇక్కడ ఏ కొంచెం చేసినా దేశానికి లాభం. పైగా ఇండియాలో ఏం లేకుండా రిసెర్చి చెయ్యగలగడం గొప్ప. ఫారిన్లో ఏం చేసినా మెషీన్లది, కంప్యూటర్లది గొప్పతనం కాని మనది కాదు. అందుకనే చాలామంది ఫారిన్ వెళ్ళొచ్చినవాళ్ళు ఇండియాకి వచ్చాక ఏం చెయ్యలేకపోతున్నారు. అల్లాంటి వాళ్ళవల్ల దేశానికేం లాభం? కాని ఇండియాలో పి. హెచ్. డి. చేసినవాళ్ళు ఫారిన్ వెళ్తే, ఇక్కడికి మూడింతలు అక్కడచేసి దేశానికి, వాళ్ళకి పేరు తెచ్చుకుంటున్నారు. తిరిగివచ్చి దేశాన్ని బాగుచేస్తున్నారు' అన్నాడు గోపన్న. ఉద్రేకంగా, భక్తిగా.

'నాకు చాలా సంతోషంగా ఉంది గోపన్నా! నా మేనల్లుడికి చాలాగా దేశభక్తి వంట పట్టడం నాకు చాలా గర్వంగా ఉంది. కాని ఏ యూనివర్సిటీలో చేద్దామనుకుంటున్నావు రిసెర్చి?'

'ఇంకా నిర్ణయించుకోలేదు. అన్ని చోట్లకి అప్లైచేసి చూసొచ్చి నిర్ణయించుకుందామనుకుంటున్నాను.'

'నేను ఎప్పుడు పడ' అన్నాడు సిద్దయ్య.

'సరే' నన్నాడు గోపన్న.

'నువ్వెక్కడైనా ఏదైనా వింతచూస్తే నా చెవిన కూడ పడెయ్యాలి. తెల్సిందా?' అని శాసించాడు సిద్దయ్య.

'సరే నన్నా'డు గోపన్న.

## మొదటి మజిలీ

రాత్రి రైలు దిగి సిద్దయ్య, గోపన్న యూనివర్సిటీకి దగ్గరలో ఉన్న లాడ్జిలో పడుకున్నారు. ... గోపన్న లేచేసరికి బాగా పొద్దెక్కింది. సిద్దయ్య ... ఇద్దరు ... పేపరు చదు తున్నాడు. గోపన్న కాఫీ తాగి ... పెట్టుకోవడం ... అక్కడికి ... లేదు. గోపన్న తెలుసుకున్నాడు. తెలుస ... ప్రసిద్ధి అందుకని ... నాలుగు ... 'ఆయనకి చేతిలో ... '

'... !' మని

[illegible]
ముట్టేది లేదు' అన్నాడు.

'ఏమిటీ ఘరానాముష్టి' అని విసుక్కున్నాడు గోపన్న.

'ఘరానా ముష్టిబాబు. యూనివర్సిటీలో పి. హెచ్. డి. చేస్తున్న నాకు నాలుగు పైసలు పుచ్చుకోడానికి మనస్సొప్పదు సార్. అల్లాచేస్తే నాకు మామూలు ముష్టివాడికి తేడా ఉండదు.'

'మీరు రిసెర్చి స్కాలరా!' ఆశ్చర్యపోయాడు గోపాల్రావ్.

'అవునాయినా!'

'స్వామి మీరు యు. జి. సి. మరియు సి. యస్. ఐ. ఆర్. ల పేర్లు వినలేదా? వారు పి. హెచ్. డి. చేసుకునేవాళ్ళకి స్కాలర్‌షిప్స్ ఇస్తారని వినియుంటిని. మీకా స్కాలర్‌షిప్పు రాలేదా? వస్తే ఈ యాచనేమిటి?' అంటూ బోల్డు ప్రశ్నలు కుప్పించాడు గోపాల్రావ్.

'ఇస్తారు నాయినా!...కానీ...' అంటూ ఆ యువకు డాగిపోయాడు. అందులో కేవలం సామాన్య మానవుడివి నీకీ విషయా లెలా తెలిసాయి అన్న సందేహం కలిపించింది గోపాల్రావ్‌కి.

'నేనిక్కడున్న యూనివర్శిటీలో నాకు పి. హెచ్. డి. చెయ్యడానికి కవకాశం ఉంటుందేమోనని కనుక్కోడానికి వచ్చాను మాస్టారూ!' అన్నాడు గోపాల్రావ్.

'అయితే నువ్వా బుఱ్ఱ మీసాలాయన మేనల్లుడివన్నమాట. సరే. నీకు నా కథ చెప్తాను. సావధానంగా విను' అంటూ మొదలు పెట్టాడు.


## 1. నెలనెలా రాని స్కాలర్‌షిప్పుల కథ

'రెండు సంవత్సరాల క్రితం యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌వారు పి. హెచ్. డి. చేసే నిమిత్తం నాకు నెలకు రెండొందలాభై రూ. విఖరచేసే స్కాలర్‌షిప్పు ఇచ్చారు. అది చూసి నేను చాలా గొప్పవాణ్ణని అందుకనే యు. జి. సి. నాకు స్కాలర్‌షిప్పిచ్చిందని మా ఇంట్లో అనుకుని ఆమాటే అందరితోను చెప్పారు. ఈ మాట విన్న ఆడపిల్లల తండ్రులు నా గొప్పతనాన్ని నిమిషాలమీద ఒప్పుకుని నాలాంటివాడికి కనీసం ఒకటి ఒక్క

# బ్రయిన్ డ్రెయిన్

భార్యైనా ఉండకపోతే ఘరానాగా ఉండదని అన్నారు. పెళ్ళి చేస్తామని పెద్దవాళ్ళు ముందరకొస్తే వద్దనే మగాడుండడుకదా! సరే అన్నాను. దాని ఫలితంగా సంసార సాగరాన్ని విజ్ఞాన సాగరాన్ని ఒకేముహూర్తంలో ఈదటం మొదలుపెట్టాను. అందుకని సముద్రానీదడంలో మిహిర్‌సెన్ బాబు కంటే గొప్పవాణ్ణని నా ఉద్దేశం.

'రెండేళ్ళు గిఱ్ఱున తిరిగాయి. అప్పటికి నాకో అమ్మాయి మళ్ళీ ప్రెగ్నంటుగా ఉన్న భార్యా కాకుండా ఊగుమీద చేతి బదుళ్ళున్నాయి. సరిగ్గా




అంత శుభసమయంలో నాకు స్కాలర్‌షిప్ ఆపేసారు రెండేళ్ళయినందువల్ల. రెన్యువల్‌కి మాగైడు వ్రాసి మూణ్ణెల్లయింది. రోజులు గడవటం భారంగా ఉంది. అందుకని పొద్దున్న సాయంత్రం ఈ పార్టుటైమ్ జాబ్ చేస్తున్నాను. అదేలెండి ముష్టి'

'స్కాలర్‌షిప్పు రెన్యూ చేసినప్పుడు రిట్రాస్పెక్టివ్‌గా ఇస్తారని విన్నానే!' అన్న సందేహం వెలిబుచ్చాడు గోపాల్రావు.

'కాదని ఎవరన్నారు. కాని అందాక బతకాలికదా! అందులోను లేనివి ఆస్తిపాస్తులు, ఉన్నవి పెళ్ళాం బిడ్డలు అయితే ఎంత కష్టం! పైగా నేను ఉద్యోగంలోచేరి విడిపిస్తేగాని మా ఇంటిని మళ్ళీ మా చెల్లెలు పెళ్ళికి తాకట్టు పెట్టటానికి వీలవదు. నాలాంటి వాళ్ళమాట నేను చెప్తున్నది. పైగా స్కాలర్‌షిప్ రెన్యూచేస్తే ఆరునెలలకిస్తారు. కాని ఇచ్చేటప్పటికి నాలుగునెలలైపోతాయి. అంటే ఇంకో రెండు నెలలదాకా రోకా ఉండదు. వచ్చిన అరియర్సు అప్పులు తీర్చడానికి చాలవు. అందుకని రెండున్నర ఏళ్ళు పూర్తయ్యేసరికి మళ్ళీ పార్టు టైమ్ జాబులో జేరక తప్పదు. పైగా మూడేళ్ళయ్యాక మామూలుగా— వచ్చిగిపెట్టినా ఇంకో ఏడు ఎక్స్టెండు చెయ్యరు. ఇండియాలో పి. హెచ్. డి. సగటుమీద నాల్గేడు సంవత్సరాలు పడుతుంది. 'అల్లాంటప్పుడు రిసెర్చి స్కాలర్స్‌కి ఈ పార్టు టైమ్ జాబేగతి. నేనైనా మీరైనా అంతే' అన్నాడు. ము. యు

'పోని సియస్సయ్యాక్ ట్రైచెయ్యలేక పోయారూ?' సలహా ఇచ్చాడు గోపాల్రావ్.

ఉరుములు ఉరిమినట్టు, మరేమో ఇంకా, పిడుగులు పడ్డట్టు శబ్దమైంది. అది ము. యు. నవ్వు. అది చూసి ఝడుసుకొని గోపాల్రావ్ 'మీరు రాజనాల సిన్మాలు చూస్తారు కాబోలు. అవంటె నాకు భయం' అన్నాడు కళ్ళు మూసుకుంటూ.

'అదేంలేదు. ఈ రెండో కిళ్ళీబడ్డీవేపు చూడు నాయినా! ఏం కనిపిస్తోంది.'

'తమబోటి పెద్దమనిషే తా మిందాక చేసిన పనే చేస్తున్నాడు'

'సరిగ్గా పోల్చుకున్నావు. అతగాడు సియస్సయార్ స్కాలర్. మూణ్ణెల్లుగా స్కాలర్‌షిప్పు లేదు. ప్రయివేటు స్కూల్లో బడిపంతుల్నా, ఇవాళిస్తారు రేపిస్తారని జీతంకోసం ఎదురు చూస్తున్నాడు. చూసావుగా మా బాధలు. అందుకని బ్రదర్! అమెరికావెళ్ళి బుద్ధిగా బాగుపడు' అన్నాడు ము. యు. కళ్ళలో కన్నీళ్ళు చూపుడు వేలుతో తుడుసుకుంటూ.

గోపాల్రావ్ 'మా మావని కల్సారా?' అని అడిగాడు అనుమానంగా.

'సందేహించటం రిసెర్చి చెయ్యాల్సిన

వాళ్ళు ఉండాల్సిన లక్షణం. అది నీ దగ్గర పుష్కలంగా ఉంది. పైగా నీ దగ్గర ఒరిజినల్ థింకింగుకూడా ఉంది. ఈ లక్షణా లమెరికాలో రాణిస్తాయి. నాటివ్ ఇండియా. మీ భావాన్ని తక్కువ మాటల్లో సూటిగా ఎక్స్‌ప్రెస్ చెయ్యటం మీకువచ్చు. మా మావని కల్సారా అన్న డైలాగ్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. మీ రనవసరంగా మీటాలెంటు నిండియాలో వేస్టు చెయ్యకండి.' అని సలహా ఇచ్చాడు ము. యు.

'మా మావకి బోల్డు డబ్బుంది. పైగా ఒక్కతే కూతురు. ఆ అమ్మాయికి నేనంటే ప్రేముంది. అందుకని నాకు ఫెల్లోషిప్ నెల నెలా రాకపోయిన ఇబ్బంది లేదు ... వస్తా!' అంటూ యూనివర్సిటీ దిక్కుగా నడిచాడు. ఋంగమీసాలాయన న్యూస్‌పేపరు చాటు నించి గోపన్న యూనివర్సిటీ దిక్కుగా పోడం గమనించాడు.

గోపాల్రావ్ దారిలో అన్ని వింతలు చూసుకుంటు యూనివర్సిటీకేసి నడిచాడు. మధ్యదార్లో ఓ గడ్డాలబ్బి దారికడ్డు తగిలి 'యూనివర్సిటీ దిక్కుగా పోకు చెడిపోతావు!' అంటు సలహా ఇచ్చాడు.

'ఎందుకు?' అని అడిగాడు.

'పిచ్చాడిని ఎవరు ప్రశ్నలడగరు' అన్నాడు ఆ పక్కనే చెట్టుకింద నిలబడి అంతా గమనిస్తున్న పెద్దమనిషి. ఆ పైన గోపాల్రావ్ సంగతి ఆరాతీసి తను అటే వెళుతున్నాడనిచెప్పి నడవమన్నాడు. ఇంతలో మేఘ గర్జనలాగా పిచ్చబ్బాయి 'చెడిపోతావు' అని కేక పెట్టాడు. పక్కనున్న పెద్దమనిషి గోపాల్రావు చెవులు మూసాడు.' ఏంలేదు కొత్తవాళ్ళ చెవులీ అరుపులకి చిల్లులు పడతాయి అని సంజాయిషీ ఇచ్చాడు.

దార్లో ఆ పెద్దమనిషి తను గోపాల్రావ్ పి. హెచ్. డి. చెయ్యదల్చుకున్న సబ్జెక్టులో ప్రొఫెసర్నీ, తన దగ్గర గోపాల్రావ్ రిజిస్టర్ చేసుకుంటే పి. హెచ్. డి. త్వరగా వస్తుందని చెప్పాడు తనెంత మంచివాడో తనదగ్గర రిసెర్చి చేసేవాళ్ళకి తనెన్ని సదుపాయాలుచేస్తాడో తన కిందెంత మంది విద్యార్థులున్నారో

# బ్రెయిన్ డ్రెయిన్

చెప్పాడు. ఆ పైన గోపాల్రావ్ తన దగ్గరే పి. హెచ్. డి. చెయ్యాలని పట్టుబట్టి అతనిచేత ఒట్టు వేయించుకున్నాడు.


ఆ విషయం భోజనాల దగ్గర సిద్దయ్య మావతో గోపన్న చెప్పాడు. సిద్దయ్య జుట్టు పీక్కున్నాడు. అప్పుడు గోపన్న మధ్యలో 'మావయ్యా! ఇవాళో గమత్తు జరిగింది. దార్లో మా కాబోయే ప్రొఫెసరు కనిపించిన చోట ఓ పిచ్చబ్బాయి కనిపించి యూనివర్సిటీ కేసి నే వెళ్తే చెడిపోతానని హెచ్చరించాడు. ఎందుకలా అంటున్నాడని నే నడిగితే మా కాబోయే ప్రొఫెసర్ తెలియదన్నాడు. ఏమిటో ఆ విషయం తలుచుకుంటే ఆశ్చర్యంగా ఉంది' అన్నాడు.

సిద్దయ్య ఒక్క ఉదుటున లేచి పిచ్చబ్బాయి అనబడే అబ్బాయి దగ్గరకు వెళ్ళాడు. అతనికి సిగిరెట్లు కాఫీ ఇచ్చి ప్రసన్నుడిగా చేసుకుని అతనికథ తెల్సుకుని వచ్చాడు.

## 2. పరిశోధనా చౌర్యం కథ

'అనగా అనగా ఈ ఊళ్ళో ఒక యూనివర్సిటీ కలదు. అందులో నవనీత చోరుడు అను ప్రొఫెసర్ కలడు'. అంటూ సిద్దయ్యకథ చెప్తుంటే.

'కథ కాశీమజిలీల స్టైల్లో




చెప్పకు. పిట్టకథలు తీసేసి టూకీగా చెప్పు. ఇది సైంటిఫిక్ మెటీరియల్. చాల కుణ్ణంగా చెత్తా చెదారం తీసేసి చెప్పాలి' అన్నాడు గోపన్న.

'పిడ్సావులేవోయి! ఏంటీ సైంటిఫిక్ మెటీరియలా! నీ నెత్తి కాదూ!...కోపం వద్దు...అల్లాగే చెప్తాలే. ప్రొఫెసర్ నవనీత చోరుడికి వెన్నంటే ఇష్టం లేదు. అందుకని పేరులో నవనీతాన్ని అటెంటా నెట్టి ఉత్త చోర్ అని ఉంచుకున్నాడు. ప్రొఫెసర్ చోర్ సార్థక నామధేయుడు. ప్రపంచంలో గ్రంథ చౌర్యం, భావ చౌర్యం, ధనచౌర్యం ఎంతకాలంనుంచి ఉన్నాయో పరిశోధనా చౌర్యం అంత అనాదిగా ఉంది. అయితే సామాన్యులకి అవి తెలిసినంతగా దీనిగురించి తెలియదు. చరిత్ర పుటలు తిరగేస్తే ఒకడు శ్రమపడి కనుక్కున్నది మరొకడి పేరుమీద చెలామణి అవటం కనిపిస్తుంది. అయితే ఇది అన్ని దొంగతనాలలోకి క్లిష్టతమమైనది. దీన్ని ప్రొఫెసర్ చోర్ కూలంకషంగా అభ్యసించాడు. ఎన్నో పరిశోధనలు ఆయన పేరుమీద చెలామణీ అవటం వల్ల ఆయనకి చాలా పెద్ద ప్రొఫెసరన్న పేరు వచ్చింది.

అయితే ప్రొఫెసర్ చోర్ విషయం అధికారులకి తెలియదా అంటావేమో? వాళ్ళు ఈయన్ని మించిన ఘనులు. అక్కడ పూర్వం ప్రిన్సిపాల్‌గా ఉన్నాయన ఒక ప్రొఫెసర్ వ్రాసిన పుస్తకం మీద ఆయన చేత తన పేరు బలవంతంగా పెట్టించుకుని, అచ్చేసాక లాభాల్లో వాటా పంచుకుని ఆపైన ఆ పుస్తకం తనే వ్రాసాడని ఆ ప్రొఫెసర్ ప్రూఫ్ కరెక్షన్లో మాత్రమే సాయం చేసాడని, తను మంచి వాడవడంచేత ఆయన పేరు కూడా పుస్తకం వ్రాసిన వార్ల పేర్లలో చేర్చాడని ప్రచారం చేసి పేరు తెచ్చుకుని గవర్నమెంటాఫ్ ఇండియాకి ఆ విభాగంలో సలహాదారుడిగా పెద్దుద్యోగం సంపాదించాడు. అంటే ఆ యూనివర్సిటీలో దొంగతనాలు పబ్లిగ్గానే జరుగుతున్నా ఎవరు వాటిని గుర్తించరు. అల్లా అక్కడ దొంగతనాలు కందువా వేసుకుని తిరుగుతూ ఉన్నాయి. కనుక ప్రొఫెసర్ చోర్ పని చేస్తున్నది

తప్పవనని ఎన్నడు అనుకోలేదు.

ఆయన పేరు ప్రఖ్యాతులు దేశమంతటా వ్యాపించాయి. ఆయన మొహం తేజస్సుతో వెల్లిపోతూ కొంతకాలానికి మెరవట్టటం మొదలుపెట్టింది. అందులో ప్రోకాంతి కిరణం అంటారేమో మీదుగా వెళ్తున్నట్టే అది వి. వెంగన్నారావు కంటపడింది. చేస్తే పి. హెచ్. డి. ఇలాంటివాడి దగ్గరే చెయ్యాలి అనుకుని బండి పడి డబ్బు, నలుగురు స్నేహితుల సిఫారసు తీసుకుని ఊరొచ్చి చేరాడు.

ప్రొఫెసర్ వారిని చూసి వి. వి. రావు చాలా ఉబ్బిపోయాడు. 'మీరు చాలా గొప్పవారు మీ పేరు విన్నాను. మీదగ్గర పి. హెచ్. డి. చెయ్యగల్గితే ధన్యుణ్ణవుతాను' అన్నాడు.

'గొప్పవాళ్ళు ఎవరైనా సరే మాలాంటి అవకాశాన్ని గొప్పవాళ్ళు చేసుకుంటారు.' అన్నాడు వి. రావు. ప్రొ. చౌ. ఇద్దరూ పరస్పరం తెలుసుకోటం అయ్యాక మెరుపు వెంటాడ లాగే రూకలకి వి వి. రావ్. ప్రొ పోర్ దగ్గర కొలువు కుదిరాడు.

వి. వి. రావుని ప్రొ. చౌ. చాలా ప్రోత్సహించాడు. వి. వి. రావ్ స్వతహాగా తెలివి తేటలున్నవాడవటంచేత రెండే ళ్ళయ్యేసరికి రిసెర్చి జోరుగా పట్టింది. అతను తను క్రమంగా సాధించినదాన్ని వ్యాసరూపంలో వ్రాసాడు. (చదువరి, ఈ వ్యాసాన్ని ఇకనుంచి రిసెర్చి పేపరని వ్యవహరింతుము.)

(ఈ రిసెర్చి పేపర్ల క్వాలిటీనిబట్టి వ్యక్తులకి పేరు ప్రఖ్యాతులు వస్తాయి. నిజమైన ఒరిజినల్ పేపర్లు మూడు నాలుగు ఒకే విషయంలో ఉంటే అవన్నీ కలిపి ఒక (సిద్ధాంత వ్యాసం) థీసిస్ తయారుచేయొచ్చు. దాని స్థాయినిబట్టి ఆ వ్యక్తికి పి.హెచ్.డి ఇవ్వటం—ఇవ్వకపోడం ఉంటుంది. ఈ రిసెర్చి పేపర్లు కూడా పెద్దదవుతుంటే కొద్దీ పెద్ద వాళ్ళ అంటే పేరు ప్రఖ్యాతులున్న ప్రొఫెసర్ల పేర్లతో పాటే సమానంగా వచ్చాయి ఊరుకుంటాయి. అందుకని విద్యార్థులు అప్పటికే పేరున్న వాళ్ళ పేరుగూడా తగిలిస్తారు. మొదటి పేరు తాలూకు వ్యక్తి స్వంతదయితే సీనియర్



కే. వి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి
"మేల్మాయిల్ మందు"
నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు నిదురు పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. వి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
6/22, మేల్మాయిల్, (P. O.) N. A. Dt.



ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి


ఫుల్కోర్సుప్యాకెట్టు 24 మాత్రలు వెల రు 11/-
సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు 6/-
ప్రతిచోట లభించును
దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగా కాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును
1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, క్షేమముగాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు
MFRS. SEENU & CO., MADRAS-21
స్టాకిస్టులు : సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రామగోపాల్ వీధి, విజయవాడ-1.
Advt. Permitted under G. O. MS. No. 1121





కంటి రక్షణకు,
అందమునకు
తప్పకుండా
దర్బార్ కాజల్
(రిజిష్టర్డు)
వాడండి.


దర్బార్ చాంద్ (కుంకుం) & కాజల్ తయారుచేయువారు :
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

# బ్రెయిన్ డ్రెయిన్

అథర్ అని రెండవ పేరు రాబోతు చిన్న మనిషిని జూనియర్ అథర్ అని అంటారు. ఈ సీనియర్ అథర్ నిజంగా పరిశోధన చేస్తుంటే జూనియర్ హెల్పు చేసాడని అందుకని అతడి పేరు కూడా ఆ పేపర్లో పెట్టబడిందని అందరు అర్థం చేసుకుంటారు, కాని ప్రస్తుతం ప్రపంచంలో ముఖ్యంగా ఇండియాలో విద్యార్థి ఏవిధంగా హెల్పు చెయ్యకపోయినా గైడు పేరుకూడా పేరు మీద పెట్టడం జరుగుతోంది. ఏమంటే ఒక విద్యాలయంలో ఉంటూ అక్కడి అధికారుల అనుమతిలేకుండా పరిశోధనా ఫలితాన్ని సైంటిఫిక్ జర్నల్సులో పబ్లిష్ చెయ్యడానికి రూల్సొప్పుకోవు; ఇలా రూలుండబట్టి విద్యార్థి అనుమతి అడుగుతాడు. కాని కొన్నాళ్ళకి పెద్దవాళ్ల పేర్లు కూడా పేపరు వ్రాసిన వారిలిస్టులో జేరుస్తే అనుమతి త్వరగా ఏ అడ్డంగులు లేకుండా వస్తుందని గుర్తిస్తాడు. (ఆపైన ఎవరి పేరు ముందుండాలన్నదో పెద్ద భాగవతం)

అందుకని వి. వి. రావ్, ప్రొ. చోర్ విలువైన అభిప్రాయాన్నికోరి ఆ పేపర్ని ఆయన చేతికిచ్చాడు. వో నెల్రోజుల తరువాత వి. వి. రావ్ ధైర్యం పుంజుకుని.

'ఎలా ఉందండి?' అన్నాడు.

'ఏమిటి?' అని తిరిగి అడిగాడు ప్రొ. చోర్.

'అ...అదేనండి ... నేను వ్రాసిన... పేపరు' అంటూ నీళ్ళు నమిలాడు.

'వో...అదా! చూస్తున్నాను. ఇంకా పూర్తి-లేదు. అవగానే పిల్చి చెప్తాను. మనకి మంచి రిజల్ట్సు వచ్చినట్టున్నాయి' అన్నాడు. ప్రొ. చోర్, ఇందులో నేను గూడా ఉన్నానోయి వి. వి. రావ్ అని నజెస్టుచేస్తూ. అది అర్థం చేసుకున్న నేను కూడా 'మన'లో ఉన్నాను కదా అని తృప్తిపడ్డాడు రావ్.

ఇలా ఇంకో ఏడాది గడిచేసరికి ఆ పేపరు విషయం తెలియలేదు కాని వి. వి. రావ్ తయారుచేసిన రెండో పేపరు ప్రొ. చోర్ని చేరింది. అందులో ముసుగులో గుద్దులాటెందుకని తన పేరు ముందు ఆయన పేరు వెనుక పెట్టాడు. అది చూసి 'వచ్చేనెల ప్రపంచ సమావేశం జరుగుతోంది. వాళ్ళు నన్నో పేపరు పంపమని అడిగారు అర్జెంటుగా కావాలిట. ప్రస్తుతం నా దగ్గరేం లేవు ఇది నువ్వేం అనుకోకపోతే అక్కడికి పంపిస్తాను. కాని వాళ్ళు నన్ను రిక్వెస్టు చేసారు. కనుక నా పేరు మొదటి పేరుగా ఉంటే బావుంటుంది' అన్నాడు ప్రొ. చోర్. ఆ పైన వి. వి. రావ్ కళ్ళల్లోని భావం చదివి—

'ఇది మాత్రం నా పేరు ముందు పేరుగా పోనీయి. వచ్చేసారి నీదే ముందర పెడదాం. ఏంమ్మా!' అన్నాడు రాజబాబు స్టయిల్లో. అందుకని రెండో పేపరు వి. వి. రావ్ జూనియర్ అథర్గా సమావేశానికి వెళ్ళింది.


వి. వి. రావ్ జేరిన మూడేళ్ళ మూడు నెలలకి అతని మొదటి పేపరు వో ప్రఖ్యాత జర్నల్లో అచ్చయింది. అతడానందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. కాని తరువాత అథర్స్ పేర్లలో తన పేరులేకుండా పోవడం చూసి మూర్ఛపోయాడు. అది సంశోధక పేరుగా ఆ అథర్ ప్రొ. చోర్గా అచ్చయింది. మూర్ఛనించి తేరుకుని ధనుర్బాణాలు ధరించి ప్రొ. చోర్ దగ్గరకు వెళ్ళాడు. అప్పుడు ప్రొ.చోర్ గుమ్మడంత శాంతంగా నుదుర్చిస్తూ..., తన కోపమే తన శత్రువు..., నమ్మి చెడినవాడు లేదు... మొదలైన సూక్తులన్నీ చెప్పి 'నాయనా ! వెర్రి వెంగన్నారావ్! నువ్వు అల్లరి చేసినా ఆ వ్యాసం నువ్వు వ్రాసినట్టు ఋజువు చేయ్యలేవు. అందుకని నువ్వు నాతో సఖ్యంగా ఉంటే ఇక్కడ నుంచి నువ్వు సీనియర్ అథర్గా పేపర్లు వ్రాద్దాం. సరేనా' అన్నాడు.

కాని ఉత్తరోగా వెర్రి వెంగన్నారావుకి రిసెర్చిమీద అసహ్యం పుట్టింది. ఉత్సాహం పోయింది. నాలుగేళ్ళయేసరికి అతని ప్రోగ్రెస్ రిపోర్టు వచ్చింది. అతని వ్యవహారం చూస్తే ఏమంత ప్రోత్సాహకరంగా లేదని ప్రొ. చోర్ గుర్తించాడు. అలాంటివాడి నుంచుకుంటే తనకొరిగేదేంలేదు. ఈ ఆవు ఇంక పాలివ్వదు. అతనిస్థానే మరొకణ్ణి తీసుకుంటే నయం అని నిర్ణయించుకుని అతని 'ప్రోగ్రెస్సుం సంతృప్తిగాలేదు. కనుక అతనికి స్కాలర్షిప్పాపేసి మరొకడి కివ్వొచ్చింద'ని వ్రాసాట్ట.

స్కాలర్షిప్పు కూడా పోయేసరికి వి. వి. రావుకి మతిస్థిమితం తగ్గింది. నువ్వు చూసిన పిచ్చివాడు వి. వి. రావు. సీతో యూనివర్సిటీదాక నడిపిన మనిషి ప్రొ. చోర్' అని గోపన్నకి కథ చెప్పటం ముగించాడు సిద్దయ్య.

'ఆయన పేరు ప్రొ. చోర్ కాదే...'అని ఆలోచిస్తున్న గోపన్నతో 'అసలు పేరు చెప్తే ఏం బావుంటుద్ది. వో పెద్ద మనిషి ననవసరంగా రచ్చన పడేయటం తప్పింది' అన్నాడు.

(ఇంకా వుంది)



# బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా యజిలీ కథలు

కె.వి.యన్. శర్మ




[గతసంచిక తరువాయి]

తూర్పు దిక్కు అచ్చిరాలేదని రైలెక్కి నేరుగా దక్షిణ దిక్కుగా ప్రయాణం చేశారు మావా అల్లుళ్ళు. దార్లో కనిపించిన వాళ్ళని అటుకేసి మంచి యూనివర్సిటీ ఉందా? అని అడుగుతూ పోవడం మొదలుపెట్టారు. తెలియనివాళ్ళు తెలియదని ఒప్పుకోడం యిష్టం లేక ఆఁ ఆఁ ఉంది. ప్రతి వూళ్ళోను ఉంది అన్నారు. తెలిసిన వాళ్ళుమాత్రం ఇంకొంచెం కిందకు పోతే అక్కడో భారతీయ సంస్థ ఉందని అక్కడ పెద్ద పెద్ద శాస్త్రజ్ఞులున్నారని సగంమందికి వాళ్ళలో గోల్డ్ మెడల్సున్నాయని మిగిలిన సగానికి ఎప్పుడో వస్తాయని చెప్పారు పైగా ఆ స్థలం అమెరికా వెళ్ళేవాళ్ళతో వెళ్ళి తిరిగి వచ్చినవాళ్ళతో తీర్థంలా ఉంటుందని అల్లాంటి విజ్ఞాన సముద్రంలో మునిగితేనే ముక్తి అని సలహా ఇచ్చారు

ఆ సలహా ప్రకారం సిద్దయ్య గోపన్నలు ప్రయాణం చేసి ఆ భారతీయ సంస్థ ఉన్న ఊళ్ళో బోర్డింగ్ అండ్ లాడ్జింగు హోటల్లో దిగారు. రాత్రి పూటెప్పుడో తలుపు కొట్టారు. సిటీస్‌లో లాడ్జింగ్ హోటళ్ళలో వాడుకగా వుండే అమ్మాయిలు వచ్చి తలుపు కొడ్తారని సిద్దయ్య విన్నాడు. ఆయనకి పల్లెటూళ్ళో దొరికే నాటుసారా, చాకలి రత్తి మాత్రమే తెలుసు. సిటీస్ లో దొరికే స్మగుల్డ్ మందు ఎలా వుంటుందో కాలేజీలమ్మాయిలుగా చెలామణీ అయ్యే ఆడవాళ్ళు ఎలా వుంటారో తెలియదు. అందుకని చూడాలని వుంది. సిద్దయ్య ఇటూ అటూ చూసాడు గోపన్న నిద్ర పోతున్నాడని నిర్ధారణకి వచ్చాక మెల్లగా పిల్లిలా వెళ్ళి తలుపు తీసాడు. తలుపు కవతలో యువకుడు నిలబడి వున్నాడు సిద్దయ్య ధైర్యం చేసి 'సరకుందా?' అని అడిగాడు ఆ యువకుణ్ణి.

'ఆ ఉంది ఇంటర్నేషనల్ సరుకు. పరిశోధనా దురంధర అసిస్టెంటు ప్రొఫెసర్ బృహస్పతి పి. హెచ్ డి ప్రఫమ్ టెక్సాస్ ఆయనకింద చేరినవాళ్ళకి మూడేళ్ళలో పి హెచ్ డి గ్యారంటీ. మీకు రైల్లో కలిసిన పెద్దమనిషి నాకు టెలిగ్రామ్ ఇచ్చాడు, మిమల్ని కలుసుకోమని. మీరైతే ఉండరు మీతో ఇంకో కుర్రాడుండి ఉండాలి. అతడు మా సంస్థలో పి. హెచ్. డి చేస్తారుట. ఫర్‌గెట్‌నాట్ డాక్టర్ బృహస్పతి. మీతోఉన్న కుర్రాడు పి. హెచ్. డి. కి తన పేరు నమోదు చేయించుకునేటప్పుడు డాక్టర్ బృహస్పతినే గైడుగా వాడండి' అని ఊదరగొట్టి ఆయన చేతిలో ఓ పాంప్లెట్ పెట్టి ఆ యువకుడు మాయమయ్యాడు. 'అరి నీ ఇల్లు బంగారం కాను అనుకున్నాడు' సిద్దయ్య.

మరోగంట పోయాక మళ్ళీ తలుపు చప్పుడైంది ఈసారి సిద్దయ్య లేవలేదు కావాలని. లేవలేదు. అందుకని - విసుక్కుంటూ గోపన్నే లేచి తలుపు తీసాడు. తలుపు కవతల ఓ నవయౌవని నిలబడి ఉంది ఆమె మొహానికి రాసుకున్న మెరుపు పౌడరు లైట్లకాంతిలో ధగధగా మెరుస్తోంది. దేహం, చీర ఒకదానికొకటి నప్పి కలిసిపోయి ఉన్నాయినట్లుగా.

'సిద్దయ్యగారనే ఆయన, వారి మేనల్లుడు - శ్రీ గోపాల్రావు ఈ ఊరు వచ్చారుట' అంది నాందిగా.

'అవును. మేం ఈ ఊరు వచ్చాం. అయితే మాతో మీకేం పని' అని అడిగాడు గోపాల్రావ్ అసహనంగా.

'మీకు మా సహాయం ఆదరణ ఎప్పుడూ ఉంటాయని చెప్పి మీకేమైనా కావల్సి ఉంటే కనుక్కోమని - మాకు పంపినవాళ్ళు

# బ్రెయిన్ డ్రెయిన్

నన్ను పంపారు'అంది కళ్ళు మిలమిల లాడిస్తూ.

'అల్లాగే మీ ఎడ్రసిచ్చి వెళ్ళండి రేపొద్దున్న చూస్తాం' అన్నాడు గోపన్న. అతగాడికి ప్రపంచంలో నిద్రను మించిన మఖాలున్నాయని, అవి నిద్ర లేనప్పుడే అనుభవంలోకి వస్తాయని తెలియదు.

నిద్ర నటిస్తున్న సిద్దయ్యకి 'కంపెని' అన్న మాట కితకితలు పెట్టింది. ఆ అమ్మాయిని అర్థాంతరంగా పొమ్మంటున్న గోపన్నమీద కోపం వచ్చింది. ఆమాత్రం అర్థం చేసుకోలేకపోతే మగాడుగా ప్రపంచంలో ఏం పనికొస్తాడు! కాని ఆ జడ్జితనం ఉండబట్టే గోపన్నను ఆయన తన కూతురికి మొగుడుగా నిర్ణయించుకున్నాడు. అల్లుడికి కావలసిన అర్హతల్లో ఆ అమాయకత్వం ఒకటి. 'నువ్వుండ్రా గోపన్నా! అర్జెంటు పనులెప్పుడు తొందరగ తేల్చేసుకోవాలి. రేపు మాపనకూడదు. ఇప్పుడేమంత రాత్రయింది కనుక! ఆ ఆడకూతు రెంతో ఆశతో వచ్చింది. ఆ అమ్మాయి వంగత్నే జూసుకుంటాలే. నువ్వు నిద్రో.' అంటూ సిద్దయ్య లేచాడు.

'అవున్లెండి. పెద్దవారు మీ రుండగా ఆ కుర్రాయన్తో బిజినెస్ మాట్లాడ్డం నాదేతప్పు' అంది ఆ అమ్మాయి.

'అవునవును' అన్నాడు సిద్దయ్య 'ఇంతకీ మీ కంపెనీ ఎక్కడ'

ఆ అమ్మాయి 'ఆ భారతీయ సంస్థకి ఉన్న మెయిన్‌గేటు కెదురుగాఉన్న బిల్డింగులో. సంస్థకి దగ్గరలో నే కంపెనీ ఉంటే బిజినెస్సు సాగుతుందని అక్కడే పెట్టాం' అంది. సిద్దయ్య గుండెల్లో బాంబులు పేలాయి. అల్లాంటిచోట అల్లుడు అవాల్సిన కుర్రాడ్ని చదువుకు వదిలెయ్యటమే. చెడుచెయ్యివాటు దూరంలో ఉంటే ఇంకేమన్నా ఉందా!

సిద్దయ్య ఆలోచనలలోంచి తేరుకునే లోపల మేము అసిస్టెంటు ప్రొఫెసర్ మేధావిగారి తరుపున పనిచేసే కంపెని వాళ్ళం. ఆయన నిజంగా మేధావి బియస్సి బెనారెస్, ఎమ్మెస్సి ఐర్లెండు, పి. హెచ్. డి. గ్రీన్‌లాండ్‌నుంచి ఆయన సంపాదించారు. ఆయన దగ్గర సబ్మిట్‌చేసిన థీసిస్‌కు గోల్డ్‌మెడలు తప్పదు. మెడవంచి మరీ ఇస్తారు. గోపాల్రావ్ అనబడే మీ మేనల్లుడికి ఇంతకంటె మంచిమార్గదర్శి దొరకడు. ఆలసించిన ఆశాభంగం అంటూ సిద్దయ్యచేతిలో ఓ పాంఫ్లెట్ పెడుతూ ఆయన చెయ్యిగిల్లి ఆపైన (బోరుకొట్టేసిన పాఠకుల నిమిత్తం) పమిట సర్దుకుని వెళ్ళిపోయింది. సిద్దయ్య నిరాశతో మంచంమీద నడుం వాల్చాడు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో ఈ టెక్నిక్‌వాడితే ఎల్లా ఉంటుందోనని ఆలోచిస్తుంటే నిద్ర పట్టేసింది.

పొద్దున్నే లేచిన గోపన్నచేతిలో తన




చేతికి వచ్చిన రెండు కాయితాలు పెట్టాడు. అవి చదివాకకూడా తను మేధావిదగ్గర జేరాలో బృహస్పతి దగ్గర చేరాలో గోపన్నకి అర్థంకాలేదు. సిద్దయ్య మావకేసి చూసాడు. నాకేసిచూడకు నాకేం తెలియదన్నట్టు చూశాడతని మావ.

అందుకని స్నానంచేసి కాఫీ టిఫిన్ పూర్తిచేసుకుని పండులా డ్రెస్సయి ఆ భారతీయసంస్థకేసి నడిచాడు. సంస్థంతా కలియ తిరుగుతుంటే ఒకచోట పెద్ద అరుగుమీద ఓ యువకుడు ట్రేసింగుషీట్లతో ఏదో కుస్తీపడుతున్నాడు వాటిమీద ఏదో వ్రాసుంది.

గోపన్న అతనిదగ్గరకిజేరి 'మీరు చేస్తున్న పనేమిటి?' అని అడిగాడు.

'ఏం శుక్రాచార్యుడి దగ్గరకి కచుడిని పంపిన ఆ బృహస్పతిలాగా ఈబృహస్పతి నిన్ను పంపాడా? నా టెక్నిక్కు నీకు చస్తే చెప్పను. నాకు పెళ్ళి కెదిగిన కూతుళ్ళు లేరు. అందుచేత లాభంలేదని చెప్పు నీ బృహస్పతితో' అని కసురుకున్నాడు. ఆపైన 'ఈ వ్యాస్‌దగ్గరకి మరోసారి రాయబారం పంపద్దని కూడా చెప్పు' అన్నాడు.

'అయ్యా వ్యాస్‌గారు! నన్నే బృహస్పతిగారు పంపలేదు నేనే అంటే నా అంతట నేనే మీరుచేసే పనేమిటో తెల్సుకోవాలన్న కుతూహలంతోవచ్చాను.'

'నేను అల్లా మీ బుట్టలో పడను. నేనేకాదు, అసలు సిసలైన మేధావి శిష్యులెవరు బృహస్పతి బుట్టలో అదెంత పెద్దదైనా పడరు. వాళ్ళకా అలవాటు లేదు. గురుద్రోహం చెయ్యం. ఇప్పటికే ఎక్కువ మాట్లాడాను ఇంకొంచెం మాట్లాడితే రహస్యాలు బయటికి వచ్చేస్తాయి. చైనాయుద్ధం రోజుల్లో సైలెన్సుగురించి పోస్టర్లు వచ్చాయి గుర్తున్నాయా? అందుకని ఇక మాట్లాడను. మీరు మీదారిన వెళ్ళండి' అంటూ ముగించాడు వ్యాస్.

అక్కడ మేధావి శిష్యుల్ని, బృహస్పతి శిష్యుల్నికూడా కలుసుకుని వాళ్ళ అభిప్రాయాలు అడిగాడు. కానీ ప్రతివాళ్ళు గోపాల్రావ్‌ని అవతల పార్టీవారి గూఢచారి నం. 000 అనుకుని నోరు విప్పలేదు. వీళ్ళంతా డిటెక్టివ్ నవలల్లో కొట్టి చంపినా నోరు విప్పని హంతకుల అనుచరుల్లా ఉన్నారే అనుకుని, వెర్రి మొహంవేసుకుని సిద్దయ్య మావదగ్గరకి పరగెత్తి తను సదరు భారతీయసంస్థలో చూసిన విశేషాలు చెప్పి 'వ్యాస్చేస్తున్న పనేమిటై ఉంటుందబ్బా!' అన్నాడు సిద్దయ్య మావ. ఆవిషయాలు కుర్రసన్నాసిని నీకేం తెలుస్తాయి. నేకనుక్కుని సాయంత్రం చెప్తాలే' అన్నాడు.

## 3. పబ్లిష్ ఆర్ పెరిష్ అను కథ

సిద్దయ్య తను ముసలాడినని రిసెర్చికి రాలేదని ఉత్తినే అడుగుతున్నాడని తన పంచాయితీలో వ్యాస్‌కి ఉద్యోగం వేయిస్తానని మున్సబు కూతురు బావుంటుందని

కరణం కూతురు లేచిపోయిందని ఈ కబురు ఆ కబురు చెప్పి చెర్లించి విషయాలు తెలుసుకుని ఆ సాయంత్రం గోపన్న కిల్లా కథ చెప్పడం మొదలు పెట్టాడు.

'అసలు మేధావి బృహస్పతికూడా స్వతహాగా మంచివాళ్ళే. లెక్చరర్స్‌గా ఉన్నప్పుడు ఒకళ్ళతో ఒకళ్ళు పోటీలు పడకుండా ఎవరి పాఠాలు వాళ్ళు చెప్పుకుంటూ హాయిగా ఉండేవారు. ఇల్లా ఉంటుండగా ఆ సంస్థ పెద్దలు 'పాఠాలెవరైనా ఒకేలాగా చెప్తారని అల్లాకాక ఒకలాగా చెప్పకపోయిన ఎవరు ఎక్కువ బాగా చెప్తారో నిర్ణయించటం కష్టమని, అందుకని ప్రమోషన్లివ్వటానికి వాళ్ళప్పటిదాకా చేసిన రిసెర్చిని కొలబద్దగ వాడాల'ని నిర్ణయం చేసుకున్నారు. అయినా నాకు తెలవకడుగుతా కాని రిసర్చేమైన గజాల్లో కొలవచ్చా' అని అడిగాడు సిద్దయ్య

'అల్లా, వీలుకాకపోయినా రిసెర్చి చేసే ప్రతివాడు ఓ కొత్తవిషయం కనుక్కున్నప్పుడల్లా దాన్ని పేపరుగా వ్రాసి అచ్చేస్తాడు దానిబట్టి నిర్ణయించొచ్చుగా' అని తేల్చిపారేసాడు గోపన్న.

'అల్లాగా కొత్తవిషయం కనుక్కున్నప్పుడే రిసెర్చిపేపరు వ్రాయక్కర్లేదని తీరుబడి దొరికినప్పుడల్లా వ్రాయొచ్చునని నేనీ ఊళ్ళో తెలుసుకున్న విషయం. నా అభిప్రాయం చెప్పి రైటో కథ సాంతం విని చెప్పు'అంటూ సిద్దయ్య ఎదుర్కున్నాడు.


'ఆ సంస్థ అధికారులా నిర్ణయం తీసుకోగానే మేధావి బృహస్పతుల దృష్టి రిసెర్చిపైపు మళ్ళింది. పాఠాలు చెప్పే వాళ్ళకి రిసెర్చి చెయ్యటానికి అంత టైముండదుకనుక ఓ అయిదేళ్ళు అయ్యేసరికి ఒక్కొక్కటే ఒక్కొ పేపరు పబ్లిష్ చేసాడు మేధావి. కాని బృహస్పతి తెలివితేటలు ప్రదర్శించి అయిదు పేపర్లు పబ్లిష్ చేసాడు.

అదెల్లా అంటే పాఠాలు చెప్పడం వల్ల తనకి ప్రత్యేకంగా ఒరిగేదేమి లేదని గుర్తించిన బృహస్పతి పాఠాలు చెప్పడం మానేసి స్వంతరిసెర్చి చేసుకున్నాడు. పేపర్లున్నాయని అధికారులు బృహస్పతిని

# బ్రెయిన్ డ్రెయిన్

ప్రమోట్ చేసారు. దాంతో మేధావికూడా పాఠాలు చెప్పడం మానేసాడు. దాంతో కుర్రాళ్ళు స్ట్రైక్ చేసారు. పార్లమెంటులో ప్రశ్నలు వేసారు. దాంతో అధికారులు కళ్ళు తెరుచుకుని పాఠాలు చెప్పడంద్వారా ప్రమోషన్ సంపాదించటం కష్టమని మాత్రమే ఇదివరలో మేం చెప్పాంకాని చెప్పకపోతే ఉద్యోగాలు తీసెయ్యడం సులభమేనని దీనిద్వారా పూర్వం తీసుకున్న నిర్ణయానికి క్లారిఫికేషన్ ఇస్తున్నాం'అంటూ క్లారిఫై చేస్తూ మేధావినికూడా ప్రమోట్‌చేసారు. దీంతో బృహస్పతిని జయించాననుకున్నాడు మేధావి. కాని బృహస్పతి !

కాని బృహస్పతి తన పేపర్ల సంఖ్యను వృద్ధిచేసుకునేందుకు మరో పథకం వేసుకున్నాడు. అతను తనకింద రిసెర్చికి తీసుకున్న ప్రతిరిసెర్చివిద్యార్థివల్ల కనీసం ఏడాదికి మూడు పేపర్లు సగటున కట్టుబాటయితే తనకి ఏడాదికి ముప్పై పేపర్లు కావాలంటే పదిమంది విద్యార్థులు కావాలని ఆలోచించి అంతమంది విద్యార్థుల్ని తీసుకోడానికి తనదగ్గర ప్రాబ్లమ్సు కుప్పలుగా పడి ఉన్నాయని ప్రచారం చేసాడు. 'అనగానేసరా! విద్యార్థికో ప్రాబ్లెమ్ చొప్పున పది ప్రాబ్లెమ్సు ఇవ్వగలగడు' అని ఆలోచించి మేధావి ముగ్గుర్ని మాత్రమే తీసుకుంటానన్నాడు. అక్కడే బృహస్పతి తెలివితేటలు ప్రదర్శించి తనెవరికీ ప్రాబ్లెమ్ ఇవ్వాల్సిన అవసరం లేకుండా కొంచెం ఇంతో అంతో రిసెర్చి అనుభవం ఉండి అంతకుముందే తమ స్వంత ప్రాబ్లెమ్సుమీద పనిచేస్తున్న పదిమంది విద్యార్థుల నాకర్షించి తన కిందకి తీసుకున్నాడు. దాంతో నాలుగేళ్ళయ్యేసరికి బృహస్పతిపేరు ఓ నూరు పైచిలుకు పేపర్లమీద జాయింటు ఆథర్‌గా కనిపించింది. అందరు అతన్ని ఆథర్ ఆఫ్ హండ్రెడ్ పేపర్స్‌గా రిఫర్ చెయ్యటం మొదలుపెట్టారు మేధావి తను విడిగా వ్రాసినవి విద్యార్థులతో కలిసి వ్రాసినవి అన్నీ కలుపుకుని మొత్తం ఓ యాభై పేపర్లు తయారు చేసాడు. మేధావికంటే బృహస్పతే తొందరగా ప్రొఫెసరవుతాడని చెప్పుకోడం మొదలుపెట్టారు.




అటువంటి కిష్ట పరిస్థితుల్లో వ్యాసనే మెరికలాంటి కుర్రోడు మేధావి దగ్గర యాదృచ్ఛికంగా చేరాడు. ఇతగాడు వేదవ్యాసుడి అపరావతారంలా ప్రకాశించటం మొదలుపెట్టాడు. అయితే వేదవ్యాసుడు వినాయకుణ్ణి లేఖకుడిగా పెట్టుకుని ఏడాది పద్దెనిమిదంటే అక్షరాలా పద్దెనిమిది పురాణాలు వ్రాసాడు. అవైనా కొత్తకథలా? తను కల్పించినవా? కాని ఈ వ్యాస్ ఎవరి సహాయంలేకుండా ఓ ఏడాదిలో పద్దెనిమిది టెక్నికల్ పేపర్లు తయారు చేసాడు. పేపర్లు తయారుచేయటం సరికొత్త విధానాన్ని అవలంబించి అధికసంఖ్యని పొందాడు. 'కష్టపడి పరిశోధనా వ్యవసాయం చేసాను. హెచ్చు పేపర్లను పండించాను. 'జై కిసాన్' అంటాడు అందరితో. కాని అది పూర్తిగా సత్యం కాదు. వ్యవసాయం పరిశోధనలో కాకుండా కాయితాలతో సిరాతో చేసాడు

ఉదాహరణకి ఇతను నిమ్మరసం, వేపాకురసం పెద్దరసాల రసం మైసూరు రసం మొదలైన రసాల్లో కాంతి కిరణ ప్రసారం గురించి పరిశోధించాడు. నువ్వైతే వివిధ రసాల్లో కాంతి కిరణాల ప్రసారం అని ఒకే ఒక పేపరు వ్రాసేవాడివేమో ! వ్యాస్ ఏం చేసాడో తెల్సా !

1. నిమ్మరసంలో కాంతికిరణాల ప్రస

రిస్తుందా -

2. వేపాకురసంతో కాంతికిరణ ప్రసార విశేషం

3. పెద్దరసం—కాంతికిరణం.

4. ప్రసరించే కాంతి కిరణంపై మైసూరు రసం ప్రభావం.

ఈ విధంగా నాలుగు పేపర్లు వ్రాసి వాటిని ఇండియన్ జర్నల్సుకి పంపించాడు ఈ నాలుగు పేపర్లమీద మేధావి పేరు కూడా ఉంది మేధావి ఆశ్చర్యపోయాడు కాని ఆ మర్నాడు నిజంగా మూర్ఛపోయాడు. ఎందుకంటే వ్యాస్.

1 కాంతి కిరణం తమగుండా ప్రసరించే టప్పుడు వేపాకురసం నిమ్మరసం చూపించే తేడాలు.

2. పెద్దరసాల రసం మైసూరు రసాలగుండా కాంతికిరణ ప్రసారం.

అనే మరో రెండు వ్యాసాలు తయారు చేసాడు. ఇవి మరో రెండు ఇండియన్ జర్నల్సుకు పంపాడు ఇక్కడ ఇండియన్ జర్నల్సు గురించి వో ముక్క చెప్పాలి. వీళ్లకి ఒక పేపరు చదివి దాని బరువు తూచగల శక్తి సామర్థ్యాలు లేంపోలే దేమో కాని వోపిక తక్కువ ఎవరైనా పంపిస్తే చాలు. అచ్చేసుకుంటారు. ఇల్లా అచ్చయినవన్నీ సైంటిస్టులు లెక్కేసు కోవచ్చును

రెండురోజులు పోయాక వ్యాస్ మరో వ్యాసం వ్రాసి తీసుకు వచ్చాడు. అది 'ద్రవ పదార్థాలలో కాంతి కిరణం ఎల్లా ప్రసరిస్తుంది ?' అన్నది. మేధావి మూగవాడై పోయాడు. ఇది ఫారిన్ జర్నల్‌కి పంపించాడు. వ్యాస్ ఇంకా కాంబినేషన్స్ అండ్ పర్ముటేషన్సు చేసి వ్యాసాలు వ్రాయగలడు కాని బావుండదని మానేసాడు

ఫారిన్ జర్నల్లో మేధావి వ్యాస్‌ల పేరు చదివిన వాళ్లల్లో ఒకడు ఇండియన్ జర్నల్సులో పడ్డ వీళ్ల పేపర్లు చదివి వున్నాడు. అతడు ఈ, యేడు (7) పేపర్ల గురించి వ్రాస్తూ ఈ ఏడింటి బదులు ఆ ఏడోది చాలునని, మిగిలినవి వ్రాయబడటానికి కారణం ఇండియాలో పబ్లిష్ ఆర్ పెరిష్ అన్న సూత్రం పాటించబడటం అనుకుంటానని, ఏమయినా ఇది విచారదాయకం అని




వ్రాసాడు. వ్యాస్ నవ్వి ఊరుకున్నాడు. ఇంటర్‌వ్యూల్లో పేపర్లే అడుగుతారు గాని వాటిపై వచ్చిన డిస్కషన్స్ అడగరు అది అతనికి తెలుసు.

ఇల్లా తను పేపరుమిల్లు తిప్పటమూ తన తోటి విద్యార్థులకీ కిటుకులు నేర్పాడు. దానివల్ల రెండేళ్లలో మేధావి పేపర్ల సంఖ్య బృహస్పతి పేపర్ల సంఖ్యని మించిపోయింది చూసినవాళ్లు ముక్కుమీద వేలేసుకున్నారు బృహస్పతి శిష్యుల్లో ఒకడు మేధావి శిష్యుడితో స్నేహం నటించి ఈ చిట్కా కనుక్కుని తనూ పేపరు మిల్లు తిప్పడం మొదలు పెట్టాడు అవసరం ఇన్వెన్షన్‌కి తల్లి. అందుకని ప్రస్తుతం అవలంబిస్తున్న పద్ధతికంటే వేగంగా పేపర్లు తయారవగల పద్ధతిని వ్యాస్ కని పెట్టాల్సి వచ్చింది. అదే ట్రేసింగ్ షీట్ల పద్ధతి. ముందరగా వో రెండుపేపర్ల విషయాన్ని సేకరించి అది వో రెండు ట్రేసింగ్ షీట్లమీద మాటకి మాటకి బాగా చోటిస్తూ వ్రాస్తారు. ఆ పైన ఒకదానిమీద ఒకటి పెట్టి ఆ రెండు కలిపి చదివితే వచ్చేదాన్ని మూడోచోట వ్రాసుకుంటాడు. అది మూడో పేపరు. ఆపైన పైనున్న ట్రేసింగ్‌షీటుని కొంచెం ప్రక్కకి జరిపి ఆ కొత్త మాటల కాంబినేషన్సు నాలుగో పేపరుగా వ్రాస్తాడు. ఈ పద్ధతి చాలా ఫాస్టు. అయితే ఈ చిట్కా బృహస్పతి శిష్యులకి తెలిసిపోతుందేమోనని చాలా సెక్యూరిటీ మెషర్సు తీసుకున్నాడు. అం

దుకనే నీతో మాట్లాడలేదు.

వ్యాస్‌లాంటి శిష్యుడిని సంపాదించడం కోసం బృహస్పతి తన తరుపున ప్రచారం చెయ్యమని ఓ ఎడ్వర్టయిజింగ్ ఏజన్సీని కోరాడు. వాళ్లు ఏ చోట్లలో ఏ ఘనుడున్నాడో అని రిసెర్చికి చేరటానికి వచ్చినవాళ్లందరిని కలుసుకుని బృహస్పతి దగ్గర చేరమని చెప్పారు. ముందర వాళ్లని కలుసుకోనిచ్చి అంతకంటే ఘనంగా మనస్సు నచ్చేలా మేధావి తాలూకు కంపెనీ వాళ్లు మేధావి పేరు ప్రచారం చేసారు.

ఇద్దరు మంచి మేష్టర్లు అసంపూర్ణ అధికారుల తెలివితక్కువతనం వల్ల ఈ విధమైన (రాజకీయ ప్రచారాల కేవిధంగా తీసిపోని) ప్రచారాలకు దిగారు.

ఇంక పోతే బృహస్పతి మేధావికూడా పేపర్లు త్వరత్వరగా వ్రాయలేని శిష్యుల్ని ఏడాదయ్యేసరికి పుట్టిళ్లకు తోలేసి ఆ స్కాలర్‌షిప్పులలో కొత్తవాళ్లని తీసుకుంటున్నారు. గోపన్నా, తస్మాత్ జాగ్రత్త. కొత్త పేపర్లు వ్రాయటానికి కొత్త విషయాలుండక్కర లేదు. అల్లా కొత్త విషయాలు లేకుండా కొత్త పేపర్లు వ్రాయగల తెలివితేటలుంటేనే ఇక్కడ పేరు లేకపోతే సామాన్లు సర్దు" అంటూ సిద్ధయ్య వ్యాసోపాఖ్యానాన్ని ముగించాడు

కథ చెప్పటం ముగించి సిద్ధయ్య, గోపన్నకేసి చూస్తున్నాననుకుని అతడింతకు ముందు కూర్చున్న కుర్చీ కేసి సాభిప్రాయంగా చూసాడు. కుర్చీ ఖాళీగా వుంది. గోపన్న ఆ సంస్థలో జేరడానికి వెళ్లాడేమోనని సిద్ధయ్య కంగారుపడుతుంటే 'టిక్కెట్టు తెచ్చాను. వెంటనే బయల్దేరితే రైలుబండి అందుతుంది' అంటూ గోపన్న లోపలికి వచ్చాడు సిద్ధయ్య ఊపిరి తీసుకున్నాడు నిశ్చింతగా.

## మూడో మజిలీ ప్రయాణం

పశ్చిమంగా పోతున్న రైలు ఏదో జంక్షన్లో కుదుపుతో ఆగింది. ఈ స్టేషన్లో ప్రయాణం బ్రేక్‌చేద్దామా?' అని అడిగాడు సిద్ధయ్య 'తిరిగొచ్చేటప్పుడు చేద్దాం ప్రస్తుతం ఇంకా ముందుకు పోదాం' అన్నాడు గోపన్న.కాఫీ

కోసం సిద్దయ్య దిగబోతుంటే దారి కడ్డంగావున్న పుస్తకాల దొంతరొచ్చి పడ్డాయి ఆ పుస్తకాల ఆసామికేసి కోపంగా చూసి

'ఏసెకండు క్లాసు హై' అన్నాడు సిద్దయ్య 'జీహా' అన్నాడు ఆ ఆసామి మరోబొత్తి ఎక్కిస్తూ 'ఇయ్యన్ని దారి కడ్డంగా పెడ్తాడేంటీ మనిషి' అని విసుక్కున్నాడాయన

'ఇంకొక్క బొత్తి ఉంది అదికూడా ఎక్కించి సీట్లకించ సర్దేస్తాను అప్పుడు దారవుతుంది ఆనక తిరుబడిగా దిగుదురుగాని ఇక్కడ బండి చాలా సేపాగుతుంది అని తెలుగులో చెప్పాడు ఆ పుస్తకాల అబ్బాయి

'అయితే అబ్బాయా! ఈ దేశంలో కాఫీ దొరుకుద్దా?' అని అడిగాడు సిద్దయ్య

అబ్బాయిహడిలిపోయాడు 'ఏమండీమీరు బతకాలనిలేదా! లేక ఇటునుంచి కాశీపోయి కాఫీ వదిలేస్తారా?' అని అడిగాడు

'ఆ దరిద్రపుమాటలేంటి?' అన్నాడు సిద్దయ్య అవన్నీ ముసలితనంలో వినాల్సిన మాటలని తనకింకా అది రాలేదని, అందువల్ల అది రాకుండా అల్లాంటి మాటలు వింటె దరిద్రం ఎస్తుందని ఆయన నమ్మకం

'ఏం లెదు ఈ స్టేషన్లో కాఫీ తాగినవాళ్ళు మళ్ళీ జన్మలో కాఫీ తాగరు నేనీస్టేషన్లో మొదటసారి దిగినప్పుడు కాఫీ తాగాను మళ్ళీ తాగితె ఒట్టు ఈ ఏడేళ్లలో ఒక్కసారైనా' అన్నాడా అబ్బాయి మూడో బొత్తి ఎక్కిస్తూ

సిద్దయ్య కాఫీ వేట మానేసి చాతో తృప్తిపడి సీట్లో జారగిలబడ్డాడు అప్పుడా పుస్తకాల అబ్బాయి పుస్తకాల బొత్తులు సీట్లకింద సర్దాడు

'ఏంటవి?' అని ప్రశ్నించాడు సిద్దయ్య

'థీసిస్సులు'

'అవెవడిగ్గావాలిగాని అసలు సరుకుంటే బయటికి తియ్యి' అన్నాడు సిద్దయ్య మాతృమ్రగ్రహి అయిన గోపన్న మావయ్య మాటల కడ్డుపడటంకంటే వ్యర్థమైన పని ఇంకోటి లేదని ప్రయాణం మొదటి రోజులోనే గ్రహించి ఊరుకున్నాడు,

# బెయిన్ డ్రెయిన్

'అసలు సరుకంటే?' పుస్తకాల అబ్బాయి ఎదురు ప్రశ్నించాడు

'అసలు సరుకు ఏమిటో తెలియకుండా పుస్తకాల వ్యాపార మేం చేస్తున్నావయ్యా థీసిస్సులు ఎవడు కొంటాడు! సెక్సుబుక్కు లుంటే బయటికి తియ్యి'

'అమ్మమ్మ పెద్దవారు పొరవాటు పడ్డారు నేను పుస్తకాలమ్మే కుర్రాణ్ణి కాను ఇవన్నీ నా స్వంత పుస్తకాలు ఎక్కడా పారేసుకోలేక నా వెంట తీసుకు వెళ్తున్నాను సెంటమెంటువల్ల మిమ్మల్నినవసరంగా ఆశపెట్టినట్టున్నాను' అంటూ క్షమాపణలు చెప్పుకున్నాడు

సిద్దయ్యకింక ఆ విషయంలో మంట రెచ్చిపోయింది కిటికీలోంచి బయటికి చూడటం మొదలుపెట్టాడు అప్పుడు గోపాలరావ్ రంగంలోకి దిగాడు 'మీరందరి థీసిస్సులు కలెక్టుచేసి పర్సనల్ లైబ్రేరి ఏర్పాటు చెసుకుంటున్నారా?' అని వినయంగా గౌరవంగా అడగాడు

'అబ్బె ఇవి వేరెవ్వరో వ్రాసినవి కావండి ఇవన్నీ నేను వ్రాసినవే'

'అయ్యబాబోయ్ అన్నీ థీసిస్సులే! నేనుకూడా ఒకటి వ్రాద్దామని సరదాపడుతున్నాను మా మావయ్యలంటే ఇందాక మీతొ మాట్లాడిన ఆయన ఇక్కడొద్దు అమెరికాలో వ్రాయి అంటాడు మిమ్మల్ని చూస్తె నాకు చాలాధైర్యంగా ఉందండి మీ ఇండియాలోనే ఇన్నిథిసిస్సులు వ్రాస్తె కనీసం నేను ఒక్కటంటే ఒక్కటికూడా వ్రాయలెనా!'

'వ్రాయొచ్చు కాని మీ మావయ్యగారు

> **గ మ ని క**
>
> ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి 1 ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2 రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3 ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4 కాగితానికి ఒకవయిపునవే రాయాలి 5 సిరాతోనే రాయాలి —సం॥

చెప్పిందే సబబైన పని'

సిద్దయ్య ఉలిక్కిపడ్డాడు ఈ పుస్తకాలమ్మని అబ్బాయిలో ఇంత విచక్షణా జ్ఞానం ఉందాని ఆశ్చర్యపోయి 'అల్లా చెప్పు నాయినా! చచ్చి నీ కడుపున పుడతా!' అన్నాడు

'పిలౌదు క్షమించండి ఇద్దరు పిల్లలతో విసుగెత్తిన మా ఆవిడ మూడో కాన్పులో ట్యూబెక్టమీ చెయించుకుంది. పైగా ఆ మధ్య మా పిల్లలు ట్రాన్సిస్టరు కావాలని గొడవ చేస్తే నేను వేసెక్టమీ చెయించుకున్నాను అందుచేత మీరు మరో కడుపు చూసుకుంటే మంచిది పరోలా అనుకోకండి' అన్నాడు పుస్తకాల అబ్బాయి

'పోన్లెండి దానికి మీరేం చేస్తారు మా మావయ్య మరో జన్మకి ఇంకెక్కడయినా చూసుకుంటాడు లెండి ఇంతకు మీరు కూడా నన్నమెరికా పొమ్మంటున్నా రెందుకు సార్!' అన్నాడు కుతూహలం' భక్తి సమపాళ్లలో కలిపి గోపాలరావ్

'నా కథ వింటే అల్లా ఎందుకన్నానో మీకె తెలుస్తుంది' అన్నాడు పు అ

'అయితే ని కథ తప్పకుండా చెప్పు బాబు! చచ్చి నీ కడుపున' అంటున్న సిద్దయ్యని ఆపి,

'పిల్లౌదు మెడ్రాసో అంటే వినరేమండి! అయితే నకథ చెప్పను'

'పద్దు కథ అపొద్దు చెప్పండి నేను చావను' అన్నాడు సిద్దయ్య ,

'నాపేరు గజని అది మా స్నేహితులు నాకిచ్చిన బిరుదు అవి నేను వ్రాసిన థీసిస్సులు' అని డ్రమెటిక్‌గా ఆగి—

'అవన్నీ తిరిగి వచ్చాయి అదే వనికి రావని తిరిగి వచ్చాయి' అని యస్వీ ఆర్ పద్ధతిలో డైలాగు డెలివర్ చేసాడు పు అ

'అవి తిరిగివచ్చిన వైనమే నేను చెప్పబోయే కథ' అంటూ మొదలుపెట్టబోయి ముదుగా మీకు నేను సత్యహరిశ్చంద్రుడి కథ చెప్తాను అని అది మొదలు పెట్టాడు

(ఇంకా వుంది)

# బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా మజిలీ కథలు

కె.వి.యస్. శర్మ



(గత సంచిక తరువాయి)

ఇ సిక్సు పెన్స్ యిన ఇంట్యూషన్‌కి మారుపేరు మేఘనాధ్. చిన్నప్పుడు మేఘాలమీద రిసెర్చి చేస్తుండేవాడు. పెద్దయ్యాక అందరు ప్రొఫెసర్లలాగానే ఎడ్మినిస్ట్రేషన్‌లోను కాంగ్రెసు మినిష్టర్ల రాకలతోను తీరక రిసెర్చి మానుకుని విద్యార్థుల్ని గైడు చేస్తున్నాడు. ఏమని చెప్పానిందాక! ఆఁ... ఆయన చిన్నప్పుడు మేఘాలమీద రిసెర్చి చేస్తుండేవారు. అంటే మనలా ఉన్న రోజుల్లో. మనలా ఉన్న రోజుల్లో అన్నాను కదూ! అంటే ఆయనింకా అప్పటికి సబ్జెక్టు మర్చిపోలేదని అర్థం. చాలా విషయాలు ఆయన చేతివేళ్లమీద అంటే ఫింగర్ టిప్స్ మీదుండేవి. తెలుగులో దీన్నే కరతాలమలకం కాబోలు అంటారు. అంటే చేతిలో ఉసిరికాయ అన్నమాట. అంతేనా? కాకపోతే ఉస్తికాయ ఏదో ఒక కాయ నా తలకాయ. ఆయనకి సబ్జెక్టు గుర్తుండడంచేత రిసెర్చిలో తప్పులు చేసి దిద్దుకోవాల్సిన అవుసరం ఉండెది కాదు. ఎక్కడ చూసినా ఆయన పేరే! ఎవరు చెప్పుకున్నా ఆయన పేరే! పైగా ఈయన ఇంట్యూషన్‌వల్ల అనుకున్న లాప్ అంటే సూత్రాలు నిజమైపోతూ ఉండేవి. ఇంట్యూషన్, అంటే తెలుగులో... ఏదో ఒకటి... దానిమీద అందరికీ గౌరవం పెరిగింది.

అందరితోపాటు ఆయన కూడ తన ఇంట్యూషన్ మీద గౌరవం పెంచుకున్నాడు. ఆ పైన ఓ కన్విక్షన్ నేర్పరుచుకున్నాడు. కన్విక్షనంటే తెలుగులో గట్టి నమ్మకం అన్నమాట. నా కిల్లా ఇంగ్లీషులోది తెలుగులో చెప్పడం అంటే సరదా. చెప్పగలిగినప్పుడు బోల్డు గర్వంగా ఫీలవుతాను. ఫీలవడం అంటే...రేపు ఆంధ్రా యూనివర్సిటీవాళ్లు థీసిస్సులు తెలుగులో వ్రాయలంటే స్టూడెంట్సు చస్తారు.. ఇంతకు మేఘనాధ్‌గారి కన్విక్షన్ వేమిటంటే తను ఇంట్యూషన్‌వల్ల చెప్పింది నిజమై తీరుతుందని. మరికొన్నాళ్లకి ఏదైనా విషయం చెప్పి 'దిస్ ఈజ్ మై ఇంట్యూషన్' అంటే చాలు దాంట్లో ఉన్న మంత్రశక్తివల్ల తనన్నది కరెక్టయిపోతుందని నమ్మకం ఏర్పడింది. మరికొన్నాళ్లకి తను ఈ శతాబ్దంలో పుట్టాల్సినవాడు కాదని, 'ఏదో బ్రహ్మ పొరపాటువల్ల అల్లా జరిగిందని తన నోటంటవచ్చే ప్రతీమాట తరువాతికాలంలో శాస్త్రీయంగా ఋజువు చేయబడుతుందని అప్పుడు ప్రజలు 'దీన్ని మేఘనాధ్‌గారు రెండు వందల ఏళ్ల క్రితమే ఊహించార'ని చెప్పుకుంటారని నమ్మటం మొదలుపెట్టాడు. ఆయన, తన్ని జూల్‌వెర్న్‌తోను హెచ్. జి. వెల్సుతోను పోల్చుకుంటాడు. అసలు చిక్కు ఇక్కడే మొదలైంది.

ఎల్లా అంటే ఆయన ఆరోజునుంచి తన స్టూడెంట్సుని పట్టుకుని తను పార్టీల్లోను మీటింగుల్లోను నిద్రలోను ఆఫీసులోను యధాలాపంగా అన్నవన్నీ ఇంకా అప్పటికి కనుక్కోబడని సత్యాలని అవన్నీ సశాస్త్రీయంగా కనుక్కునే బాధ్యత వాళ్లదని అల్లా చేస్తే మేఘశాస్త్రంలో మేఘనాధ్ పేరు, ఆయన స్టూడెంట్సు పేర్లు సువర్ణాక్షరాలతో లిఖింపబడుతాయని చెప్పి వాళ్ల నెత్తిన ఆ బరువు పెట్టాడు.

అందులో అతిముఖ్యమైనది మేఘనాధ్స్ థీరి ఆఫ్ క్లౌడ్సు. దాన్ని ఆయన స్వంతభార్య పుట్టినరోజునాడు సిగరెట్టు కాలుస్తూ పాస్చ్యులేట్ చేసాడు. ఆపైన ఓ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సులో ప్రపోజ్ చేసాడు. ఆయనదగ్గర పనిచేసే కొందరు విద్యార్థులు ఎక్స్పెరిమెంట్లుచేసి ఆయన

రిని సరిచేస్తూ పేపర్లు వేసేవాడు. అవి ప్రపంచఖ్యాతి పొందాయి. అప్పైన ఆయన పేరు పుస్తకాల్లో ఎక్కింది. నేను చదువుకున్న పుస్తకంలో ఆయన థీరి గురించి చదివాను.

ఎమ్మెస్సి పూర్తిచేసి ఏకాఏకిని ఈ వూరు వచ్చాను ఆయన్దగ్గర పి.హెచ్.డి. చేద్దామని. సరిగ్గా నే వచ్చే సమయానికి ఆయన విదేశాల్లో లెక్చర్లిస్తున్నాడు. ఏం చెయ్యాలో తెలియక లాబ్‌లో తిరుగుతుంటే మరో తెలుగు కుర్రాడు కన్పించాడు. తన పేరు ఎస్ హరిశ్చంద్రుడు అని చెప్పుకుని,

'మీరు మరో మిడతా?' అని అడిగాడు

'అంటే' అన్నాను.

'అంటే మేఘనాథ్ అన్న దీపం చేత ఆకర్షింప బడ్డ శలభానివా? అని అర్థం'

'కాదు సూర్యుడిచేత ఆకర్షింపబడ్డ వదార్థాన్ని' అన్నాను.

అతను పగలబడి నవ్వాడు ఆ శబ్దం మేఘాలు ఒరుసుకున్నప్పుడయ్యే శబ్దంలా ఉంది. 'ఏం చూసి ఆయన్ని సూర్యుడితో పోల్చావు తమ్ముడూ! లేక నీకు సూర్యుడి మీద కోపం ఉందా?' అని అడిగాడు

'ఏం చూసా! ఆయన థీరి ఒక్కటి చాలు ఆయన్ని సూర్యుడితో పోల్చేందుకు. ఆ సూర్యుడు పగలు మాత్రమే ప్రకాశిస్తాడు. ఈయనకి దివారాత్రాలతో పని లేదు.'

'నువ్వు తెలుగువాడివి కనుక ఆయన నీశంలో లేడు కనుక నేను నీకో రహస్యం చూపిస్తాను' అంటూ టేబుల్ డ్రాయర్లోంచి వో కట్ట గ్రాఫులు తీసాడు. అవి నాకు చూపిస్తూ 'ఇందులో థిక్ లైన్సు ఆయన థీరి ప్రకారం గీసినవి. ఈ పాయింట్లు నా ఎక్స్‌పెరిమెంట్ల వల్ల వచ్చినవి.' అన్నాడు

'పాయింట్లన్నీ థీరెటికల్ వాల్యూస్‌కి మైలుదూరంలో పడ్డాయి' అన్నాను ఆశ్చర్యపోతూ. 'అందుకోసం, ఇది లాగ్ లాగ్ ప్లాట్. మరింతకు పూర్వం ఆయన్దగ్గర పనిచేసిన స్టూడెంట్సు ఎక్స్‌పెరిమెంటల్ ఎగ్రిమెంటుందన్నారే!'

'అందులో ఒక్కవెధవా నిజంగా ఎక్స్‌పెరిమెంట్లు చెయ్యలేదు. మేఘనాథ్‌గారి థీరి తప్పవుతుందా? దానికెన్ని గుండెలు అంటూ కిట్టించారు. ఆ విషయం నేను ఆయనకి చెప్పాను ఆయన ఒప్పుకోలేదు. ఆ రోజుల్లో వాళ్ళు ఎక్స్‌పెరిమెంటుచేసి ఉండటానికి వీల్లేదని సహేతుకంగా ఋజువు చేసాను.'

'ఎల్లా చేసారు?'

'ఏముంది వాళ్ళు వాడామని పేపర్లలో వ్రాసిన ఎక్విప్‌మెంటు వాళ్ళీ దేశాన్ని పైదేశాలకోసం వదిలిపెట్టి వెళ్ళిన కొన్నాళ్ళకి, అంటే నేను వచ్చిన కొన్ని రోజులకి ఫారిన్ ఎక్స్ఛేంజిలాంటి బాలారిష్ట దోషాలను గడిచి, మా లాబ్‌ని చేరింది ఆయనకి తన తప్పు ఒప్పుకునే గుండె ధైర్యం లేదు. అక్కడే వచ్చింది గొడవ. అందుకనే ఫారినర్సుకి మన ఇంటెగ్రిటీ మీద నమ్మకం లేదు. అందుచేత ఈ అబద్ధాల శాస్త్రాల ప్రచారానికి మనం దూరంగా ఉండు మీ ఊర్కి వెళ్ళిపో!' అని సలహా ఇచ్చాడు.

'అదే లాభంలేదు ఇప్పుడు మా ఊరు వెళ్తే అందరు మేఘనాథ్‌గారు నన్ను తీసుకోడానికి నిరాకరించారని చెప్పుకుని ముసురుస్తారు. మంచో చెడో ఇక్కడే ఉంటాను' అన్నాను.

'అయితే మేఘనాథ్‌గారికి తెలియని సరికొత్త టాపిక్‌మీద దేనిమీదైనా తీసెస్ చెయ్యి. నాతో మాట్లాడినట్టు ఎవరికి చెప్పకు' అంటూ హెచ్చరించాడు.




ఇది జరిగిన వారం రోజులకి మేఘనాథ్‌గారు పైదేశాలనుంచి తిరిగి వచ్చారు. అక్కడ ఆయనకి ఆయన థీరికి బ్రహ్మరథం పట్టారుట. అందుకని ఆయన థీరీయే రైటు హరిశ్చంద్రుడి ఎక్స్‌పెరిమెంట్లే తప్పని నిర్ణయం తీసుకున్నాడు. ఇంకో వారం రోజులకి సత్యహరిశ్చంద్రుడు లాబ్ వదిలి వెళ్ళాడు.

అందుచేత నేను ఎందుకైనా మంచిదని మేఘనాథ్‌గారికి అసలేం తెలియని ఫీల్డులో వో టాపిక్కు సెలక్టు చేసుకున్నాను

## 5. తిరిగొచ్చిన థీసిస్ కథ

గజని కథ కొనసాగించాడు.

'నేను మేఘనాథ్‌గారి పిక్‌నిక్ ద్వారలోనే పోల్చుకున్నాను మనమేం చేసినా సరిగ్గా మీరు చెయ్యమన్నట్టు చేసామనటం మన కేరిజల్ట్సు వచ్చినా అవ్వి మీరు ఇంట్యూషన్ ప్రకారం ప్రిడిక్టు చేసి నట్టే రిజల్ట్సు వచ్చాయనటం చేస్తే చాలు ఆ ప్రగల్భాలకి పొంగిపోతాడు. ఒకవేళ తనలాంటి పనేం చెయ్యలేదని పోల్చుకున్నా తనకు అయాచితంగా వచ్చే క్రెడిట్ పోగొట్టుకోడు కొన్నాళ్ళకి ఆయన ఇంట్యూషన్లు తను బయటకి చెప్పకుండానే నా కర్థమైపోతున్నాయన్న భ్రాంతి ఆయనకి కలిగించాను.

ఇల్లా ఎంతో తెలివితేటలతో ప్రవర్తించినా నా తలరాతెవ్వరు తప్పించలేకపోయారు.' అంటూ కాసేపు గజని విచారిస్తూ కూర్చున్నాడు. చెట్టంత మనిషి బాధపడుతుంటే మాట్లాడించటం ఏం బావుంటుందని గోపాలరావ్ మాట్లాడించ లేదు

గజని కాస్సేపటికి 'ఇందాక ఏమంటున్నాను' అని అడిగాడు

'నుదుట తలరాతన్నారు' అంటూ అందించాడు గోపాలరావు.

'అవును నా తలరాతన్నాను. వ్రాతన లేదు. అందుకేకాబోలు బ్రహ్మ నా నొసట పి. హెచ్ డి యోగం రాయలేదు. నేను చచ్చి చెడి థీసిస్ రాస్తే అందులో

ఏముంది వచ్చిందో మేఘనాథ్‌గారి కర్మమై చావలేదు. ఇన్నాళ్ళుగా నేను చెప్తున్నవి విని తలాడించాడు కాని తల కెక్కించుకో లేదు. అందుకనే దాన్ని ఉట్టినే చదివాడుకాని విలువ కట్టలేక పోయాడు. అందుకని అటువంటి పరిస్థితుల్లో అందరు గైడ్సు చేసినట్టే ఫుల్‌స్టాపులు కామాలుదిద్దాడు. దాంతో నా థీసిస్ ఎప్రూవ్ అయింది. అక్కడి రూల్సు ప్రకారం థీసిస్ ఇద్దరు ఫారినెగ్జామినర్సు దగ్గరకు వెళ్తుంది. ఇద్దరూ ఒప్పుకుంటే డిగ్రీ వస్తుంది. ఇద్దరూ ఒప్పుకోకపోతే మరో యూనివర్సిటీకి స్టూడెంటు మకాం మార్చేయాలి. అందులో ఏ ఒక్కరు ఒప్పుకోకపోయినా దాన్ని వారు చెప్పిన విధంగా మార్చి రాయాలి. మొత్తం ఆరు కాపీలు తయారు చేస్తే రెండు ఎగ్జామినర్సుకి, ఒకటి మనకి, ఒకటి గైడుకి, మరొకటి ఆఫీసుకి ఇంకొకటి లైబ్రేరికి. మధ్యలో ఎగ్జామినర్సుని మార్చడానికి వీల్లేదు. అల్లా చేస్తే థీసిస్‌ని రిజెక్టు చేసిన ఎగ్జామినర్‌ని ప్రొఫెసర్లు రిజెక్టు చేస్తారని అల్లా చేస్తే చెత్త థీసిస్సు లన్నింటికి పి. హెచ్. డి. వస్తుందని ఈ యూనివర్సిటీ నమ్మకం.

నా ఎగ్జామినర్సులో ఒకడు అమెరికన్. పేరు రోజ్ ఉడ్. రెండోవాడి పేరు హే ఉడ్. వీడు ఆస్ట్రేలియన్. వీళ్ళిద్దరిని మేఘనాథ్ ఆ మధ్య విదేశాలకి వెళ్ళినప్పుడు కలుసుకున్నాడు. వాళ్ళిద్దరికి పరిచయం ఉందని మేఘనాథ్‌గారికి తెలియదు. మా యూనివర్సిటి అధికారులు వాళ్ళిద్దరిని ఎగ్జామినర్సుగా ఉండమని కోరుతూ ఫలానా గజనీ థీసిస్ ప్రపంచంలో ఉన్న బెస్టు యూనివర్సిటీల థీసిస్‌ల స్టాండర్డులో ఉంటేనే పి. హెచ్. డి. ఇమ్మని లేకపోతే వద్దని వ్రాసింది.

వాళ్ళిద్దరు ఒప్పుకున్నారు ఎగ్జామినర్సుగా ఉండటానికి. రోజ్‌వుడ్ థీసిస్ అందిన నెలరోజుల్లో ఆ థీసిస్ ప్రపంచంలోని బెస్టు యూనివర్సిటీల్లో ఒకటైన తన యూనివర్సిటిలో పి. హెచ్. డి. తెచ్చుకునే థీసిస్‌ల స్టాండర్డులో ఉందని కనుక డిగ్రీ ఇవ్వొచ్చునని వ్రాసాడు. హేవుడ్ ఎన్నాళ్ళకి ఏమీ వ్రాయలేదు. దాంతో మేఘనాథ్‌గారు హేవుడ్‌కి 'శ్రీ




రోజ్‌వుడ్‌గారప్పుడే డిగ్రీ ఇవ్వొచ్చునని వ్రాసారు. ఈ థీసిస్ వాళ్ళ యూనివర్సిటిలో ఆమోదించే థీసిస్‌ల స్టాండర్డుకు ఉందని వ్రాసారు మీరుకూడా త్వరలో అల్లానే వ్రాయాల్సింది' అని ఉత్తరం వ్రాసారు.

అసలు నిజానికి హేవుడ్ అంతవరకు పని తొందరలో నా థీసిస్ మాట మర్చిపోయాడు. కాని ఈ ఉత్తరంతో గుర్తుకు తెచ్చుకున్నాడు. ఆ ఉత్తరం అందిన సమయంలో హేవుడ్ దొరకి రోజ్‌వుడ్ దొరకి అంత సయోధ్యగాలేదు. అందుకని హేవుడ్ దొర తనకు దేవుడిచ్చిన అవకాశాన్ని వదులుకోదల్చుకోక 'ఇది రోజ్‌వుడ్‌గారి యూనివర్సిటిలో డిగ్రీలు వచ్చే థీసిస్‌ల లెవెల్‌లో ఉందని నేను ఒప్పుకుంటున్నాను. కాని మా యూనివర్సిటి లెవెల్‌కి రావాలంటే కొంచెం ఇంకా ఎక్కువ వర్కు చెయ్యాలి' అని వ్రాసాడు.

దాంతో తప్పనిసరిగా నేను మరి కొంచెం వర్కుచేసి తిరిగి సబ్మిట్ చేసాను ఈసారి హేవుడ్‌దొర 'కితంసారి అనవసరంగా నాకు రోజ్‌వుడ్ మీదున్న కోపాన్ని గజనిమీద చూపించాను.' అని వొప్పుకుని థీసిస్ అందిన మర్నాడు డిగ్రీ ఇవ్వమని వ్రాసాడు. అయితే రెండుసార్లు అతడు థీసిస్ చదవలేదన్నది వేరే విషయం. కాని ఈసారి రోజ్‌వుడ్ రిపోర్టు అన్యాయంగా వచ్చింది. 'హేవుడ్‌గారి సలహా ప్రకారం థీసిస్‌ను లావుగా తయారు చేసి సబ్మిట్ చెసాడు గజని. లావుగా ఉన్న థీసిస్‌లలో చెత్తా చెదారం ఉండే విషయం అందరికి తెలిసిందే. ఇటువంటి వాటికి ఆస్ట్రేలియాలో పి. హెచ్. డి. ఇవ్వొచ్చునుగాని మా దేశంలో ఎమ్మెస్సి కూడా ఇవ్వం' అని.

ఇప్పటికె మొత్తం నాదగ్గర ఓ డజను కాపీలు తయారయ్యాయి. అందుకని ఒక సంవత్సరంపాటు జాగ్రత్తగా ఆలోచించి మరీ పెద్దది, మరీ చిన్నది కాని థీసిస్ తయారు చేసాను. నేను చాలా తెలివైనవాణ్ణని సంతోషించాను. కాని ఈసారిద్దరు పుడ్డుదొరలు ఎవరి జాగ్రత్తలో వాళ్ళు ఉండి ఇద్దరు థీసిస్ రిజెక్టు చేసారు. ఈ కొత్తగా రిజెక్టయిన థీసిస్ కాపీలతో వెరసి మొత్తం పద్దెనిమిది కాపీలు నాదగ్గరకు చేరాయి. అవే మీ ఎదుటి సీటుకిందనున్న గ్రంథ రాజాలు ఇప్పుడు చెప్పిందేటి తిరిగొచ్చిన నా థీసిస్‌ల కథ' అంటూ ముగించాడు గజని.

'ఎందుకైనా మంచిది మీరు బ్రాసు—సారేదు. కథ చదవండి' అన్నాడు గోపాల్రావ్.

'లాభంలేదు చదివాను. బ్రాసు కథలో ఎగ్జామినర్సు రారు' అన్నాడు గజని.

'తిరిగొచ్చేటప్పుడీ జంక్షన్లో దిగుతామంటావురా అబ్బి?' అని అడిగాడు—సిద్దయ్య.

'అనవసరం మావయ్యా!' అన్నాడు గోపన్న.

ఆపైన గజనీకి గోపాల్రావు థాంక్సు చెప్పాడు. సిద్దయ్య వచ్చి అతని కొడుపున పుడతానని చెప్పాడు. గజని మొహమాటపడి వద్దన్నాడు

**మూడవ మజిలి**

మిగిలిన మూడుదిక్కులు అచ్చి రావేదని ఉత్తరదిక్కుగా ప్రయాణంచేసి ఢిల్లీ చేరారు సిద్దయ్య అయన మేనల్లుడు గోపన్నాను. అక్కడ చుట్టాలింట్లో దిగారు. ఆ చుట్టానికి సెంట్రల్ గవర్నమెంటులో పెద్దుద్యోగం. ఆయనకి తెలియని కథా కమామీషులు లేవు. అయితే ఆయనిది ప్రభుత్వోద్యోగం కనుక ఆ కథ లందరితో చెప్పడానికి వీల్లేదు. అందుకని చుట్టాలెవరైనా వస్తే 'మొన్న

# బ్రెయిన్ డ్రెయిన్

పేపర్లో ఆ విషయం గురించి తర్వాత చదివి వారు గని అసలు కథిది. ఫలానా స్టేటు మెంటు ప్రెస్సు కిచ్చినప్పుడు ఫలానా మినిష్టరు తాగున్నాడు. ఫలానా సినిమా తార ఇల్లు పోలీసులు రెయిడు చేసి నప్పుడు గోడదూకి పారిపోయినది వో మాజీ హైకోర్టుజడ్జి.' ఇల్లా చెప్పు కుంటూ పోతాడు. వీళ్లు వెళ్లిందాది వారం కనుక ఇవన్నీ చెప్పాడు. సిద్ధయ్య కాసినిమాతారపేరు ఊరు తెలుసుకుందా మన్న సరదా ఉన్నా పరాయి పెద్దమనిషి, అందులోను తెలిసినవాడు ఏమను కుంటాడో అని భయపడి ఊరుకున్నాడు.

సోమవారం పొద్దున్నే గోపాల్రావ్ వీధిలో పడ్డాడు. అసలుద్దేశం ఆ ఊళ్లో తనకేమైన రిసెర్చి చేసే అవకాశం ఉందేమో విచారిద్దాం అని అయితే గోపా ల్రావ్‌కి కూడా యంగ్‌మాన్ అవడంచేత హృదయముంది. అది అందమైన అమ్మాయిల్ని చూస్తే గోపాల్రావ్ మాట వినకుండా రెప రెప లాడుతుంది. ఢిల్లీలో అమ్మాయిల అలంకరణ గోపాల్రావ్ అనే యంగ్‌మాన్ మతిని పోగొట్టింది. అల్లా మతిపోయిన గోపా ల్రావ్ కళ్లని మీసాలు లేని అమ్మాయి పంజాబీ డ్రెస్సులో ఉండి ఆకర్షించింది. అతనాశ్చర్యపోయాడు. ఏ సౌతిండియన్ బ్యూటీయో ఆ డ్రెస్సులో అందం ఒలక బోస్తూ ఉండి ఉండాలని ఊహించాడు. అయినా వలకబోస్తున్నది అందం ఏమక అది వేలపాలు కాకుండా కళ్లతో తాగేస్తూ వెంటబడ్డాడు. ఆ అమ్మాయి బస్సె క్కింది. గోపాల్రావు కూడా ఎక్కాడు. ఆ అమ్మాయి ఓ బజార్లో దిగింది. అతనూ దిగాడు. ఆ అమ్మాయి నడుస్తూ నడుస్తూ వో గవర్నమెంటాఫీసు దగ్గర మాయమైంది. ఆ అమ్మాయికోసం వెతుకుతున్న గోపాల్రావ్‌కు వో యువకుడు పొడుగాటి కాయితంతో సిగెరెట్టు వెలి గించుకోడం కనబడింది.

గోపాల్రావ్ ఆ వింతను చూస్తూ పంజాబీ అమ్మాయి సంగతి మరిచిపోయాడు. కుతూహలం చంపుకోలేక ఆ యువకుడి దగ్గరకు నడిచి 'ఇదేమిటి సార్! కొత్త రకం సిగెరెట్టు లైటరా?' అని అడిగాడు.

'అవును దీన్ని అయిదేళ్లు శ్రమపడి తయారు చేసాను. అయితే ఇది ఆఖరికి ఒక్కటంటే ఒక్కటి మాత్రమే సిగెరెట్టు వెలిగించుకోడానికి పనికొచ్చింది' _ అని జవాబిచ్చాడు ఆ యువకుడు.


'చాల ఎక్స్‌పెన్సివ్.'

'అవును దీనికోసం ప్రభుత్వం నెలకి రెండొందలాభై చొప్పున అయిదేళ్లు తగలేసింది. అది చాలక దీనిమీద నేనో రెండువేలు తగలేసాను.'

'అయ్య బాబోయ్! అంత ఖరీదే!'

'మరేమిటనుకున్నావ్?'

'అందులో ఏముందండీ, మండే వజ్రాలా?'




'కాదు నాప్రాణం. అది నా పి. హెచ్. డి. డిగ్రీ. అయితే బొత్తిగా ఇండి యన్మైపోడంచేత సిగెరెట్టు వెల్గించు కోడానికి తప్ప పనికిరాలేదు.' అన్నాడా యువకుడు బాధపడుతు.

'మరీ మరీ అల్లా ఇండియన్ పి హెచ్.డి.ని చిన్నబుచ్చటం బాగా లేదు' అన్నాడు గోపాల్రావ్ బాధగా. అది అతని నమ్మకానికి గొడ్డలిపెట్టు.

'ఎవరూ కావాలని స్వంతడిగ్రీని అవ మానం చేసుకోరు. కాని తప్పలేదు. ఈ ఆఫీసు గుమ్మాని కవతలి వైపున్న రాతి ఫలకం చూస్తే నువ్వే ఒప్పుకుంటావు' అంటూ ఏదో వ్రాసి ఉన్న రాతి ఫలకాన్ని చూపించాడు.

గోపాల్రావు రాతిఫలకం దగ్గరకు వెళ్లి ఇల్లా చదివాడు.

---

## విదేశీ మారకం రేటు

| | |
|---|---|
| 1 అమెరికన్ కిలో గ్రాముకి | 15 ఇండియన్ కిలో గ్రాములు |
| 1 ఇంగ్లీషు పౌండుకి | 5 ఇండియన్ ,, |
| 1 జర్మన్ కిలో గ్రాముకి | 5 ,, ,, |
| 1 ఫ్రెంచి ,, | 3 ,, ,, |
| 1* ఇతరదేశాల ,, | 2 ,, ,, |

* అరబ్బు ఆఫ్రికన్ దేశాలు మినహాయించి అంకెలుమాని బరువులో చెప్పండి.

---

గోపాల్రావ్ ఆశ్చర్యపోయాడు. ఒక దేశంలో కిలోగ్రాము తూగింది మరో దేశంలో మరోలా తూగుతుందా అని. (పాఠకులు తొందరపడి కేకలు వేయొద్దు. గురుత్వాకర్షణలో ప్రదేశానికి ప్రదేశానికి తేడా ఉన్నా ఇంతలా ఉండదన్న విషయం గోపాల్రావ్‌కి తెలుసును) ఈ వింతగురించి ఆ యువకుడి నడుగుదామని వెళ్లిచూస్తే అతడు లేడు.

ఈ సందేహాలతో సతమౌతూ ఇంటికి చేరిన గోపన్నకి సిద్ధయ్యగారు అవి తీర్చటానికి ఏవిధంగా ప్రయత్నించక 'చుట్టంగారొస్తే అన్నీ తెలుస్తాయి' అన్నాడు బద్ధకంగా. అందుకని ఆయన వచ్చాక ఆయనదగ్గరెత్తాలి విషయాన్ని. ఆయన వెంటనే ఏదోనంబరు డయల్ చేసి ఫోన్లో అవతలివాళ్లకా కథంతా చెప్పాడు. ఫోనుమూతికి చెయ్యడ్డుపెట్టి గోపా ల్రావుని ఆ యువకుడి ఎత్తు, బరువు, రంగు, వయస్సు, పుట్టుమచ్చలు అడిగి అతనికి గుర్తున్నంతవరకు చెప్తే అవి ఫోనులో అవతలవాళ్లకి చెప్పి 'ఆఁ. ఆఁ రేపు మా ఆఫీసుకు ఫోనుచేసి చెప్తారా? బాగుంది అల్లాగే చేయండి' అంటూ చుట్టం ఫోను పెట్టేసాడు.

'అయితే ఆ కథ రేపు చెప్తారా?' అన్నాడు హతాశుడై గోపాల్రావ్.

'అక్కర్లేదు. ఇవాళ సగం చెప్తాను. వచ్చేరోజు మిగతా కథ చెప్తాను. ఇవాళ చెప్పే సగం కథపేరు 'రాతిఫలకం కథ' అంటూ మొదలు పెట్టాడు.


## 6. రాశిఫలకం కథ

'నువ్వు చూసిన రాశిఫలకం గుమ్మం పక్కన గలిగిన ఆఫీసు గురుప్రభుత్వోద్యోగుల ఎన్నికశాఖ వారి కార్యాలయం. వారు పెద్ద ఉద్యోగాలలోకి ప్రజల్ని తిన్నగాకూడా తీసుకుంటారు. అనుభవము లేని ముడి విద్యార్థులకిది ఓ కల్పవృక్షం. ఆ శాఖ వాళ్లకామధ్య అందరికి న్యాయం సమంగా చెయ్యాలన్న కోరిక కలిగింది. అయితే వాళ్లకి కాండిడేట్లు పరిశోధనా శక్తి కలిగి ఉండాల్సిన ఉద్యోగాల విషయంలో ఇబ్బంది వచ్చింది, ఎలా నిర్ణయించటమా అని. ఆ కాండిడేట్లు కనుక పూర్వమే రిసెర్చిచేసి పేపర్లు అచ్చేసి ఉంటే అప్పుడు వాళ్లకి కావలసిన శక్తి ఉన్నట్టే అని నిర్ణయించుకున్నారు.

అయితే నిరుద్యోగసమస్య దండిగా ఉండటంచేత రిసెర్చి లాబుల్లో హెల్పర్ ఉద్యోగాలకికూడా పేపర్లు అచ్చేసిన కాండిడేట్లు రావటం మొదలుపెట్టారు. వచ్చిన అందరు అభ్యర్థులకి పేపర్లుంటె నిర్ణయించటం ఎలా. అందుకని పేపర్ల సంఖ్యనుబట్టి నిర్ణయం తీసుకోవాలనుకున్నారు. అది తెలిసిన తెలివైన ఘటాలు ఒకపేజి, అర్ధపేజి పేపర్లు వందలుకొద్ది అచ్చేసి ఉద్యోగాలకి దరఖాస్తు పెట్టడం మొదలుపెట్టారు: నువ్వు విశాఖపట్నంలో పూర్ణా మార్కెట్టులో దొండకాయలు వందలెక్కల్లో బేరమాడితే ఏం చేస్తుంది ఆ అమ్మి? చిన్నచిన్నవన్నీ వేస్తుంది. ఇక్కడా అంతే. అందుకనేగా భారత ప్రభుత్వం అన్ని క్రయ విక్రయాలు తూకంలో చెయ్యాలని అంటున్నారు. విశాఖపట్నం రేషన్‌షాపుల్లో శేర్లతో కొలిచి పోస్తున్నారంటే ఆ ఊళ్లో ప్రజల అమాయకత్వం, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం అనుకో, అది వేరే విషయం. ప్రభుత్వం శాసనాలు చేస్తుంది. అది అసలు జరపకపోతే మనతప్పు. అది సరేలే, అందుకని గురు ప్రభుత్వోద్యోగుల శాఖకి గూడా ఓ త్రాసు వచ్చింది. అది చూసి కొంతమంది అది న్యాయదేవత త్రాసనుకున్నారు! ఇవన్నీ నాకెలా తెలుసు అంటావేమో. వెయిట్సు ఎండ్ మెషర్సు డిపార్టుమెంటులో నాకు స్నేహితులున్నారు. ఈ డిపార్టుమెంటు మినిష్టర్ల పాలిటి వరం. నిజాయితీగల అయ్యేయస్సాఫీసర్లందరు మినిష్టర్లకిబ్బందిగా తయారవుతున్నారు అలాంటి వాళ్లందర్ని ఎడ్మినిస్ట్రేషన్‌లోనుంచి తప్పించి ఈ డిపార్టుమెంటులో పారేస్తే సరి పోయె. రేపోమాపో అజిత్‌సింగ్ కూడా వస్తాడు, ఈ డిపార్టుమెంటుకి.


ఇంతకు ఏం చెప్తున్నాను! అది న్యాయదేవత త్రాసని కదూ! నిజానికది అలాంటిదే. అయితే ఇండియన్సు జీనియస్సులు. దేంట్లోనైన లూప్ హోల్సు కనిపెట్టడంలో నిపుణులు. 'అంకెలు బదులు బరువుల వాడకం వచ్చాక అందరు కిలోగ్రాములకొద్ది పేపర్లు వ్రాయటం మొదలు పెట్టారు. ఎలాగంటే ఒకచోట అచ్చేసిన దాన్నే కొంచెం మార్చి మరో దాంట్లో అచ్చేసి, పైగా కొంచెం పెద్ద ప్రింటు మొద్దు కాగితం ఉన్న జర్నల్సులో అచ్చేయడం మొదలుపెట్టారు. న్యాయదేవత త్రాసు దాంతో తప్పుగా తూగటం మొదలుపెట్టింది. ఇలాంటి రిపీటెడ్ పబ్లికేషన్సు ఇండియన్ జర్నల్సులోనే ఎక్కువగా జరుగుతున్నందువల్ల, ఇండియన్ జర్నల్సులో పబ్లిష్ అయినా వాటికెక్కువ విలువ నివ్వరాదని నిర్ణయించుకుంది ఆ శాఖ. అయితే ఇండియన్ జర్నల్సులో కొన్ని మంచివి లేకపోలేదు, అవి కూడ జగన్నాథ రథచక్రాల కింద పడ్డాయి. పేపరు అచ్చయిన దేశంబట్టి విలువ నివ్వటానికిగాను ఆ మారకం రేటు తయారు చేసింది. అమెరికాలోనూ ధర్డు రేటు జర్నల్సున్నాయి. వాటిల్లో పబ్లిష్ చేసినా లాభసాటిగా తయారైంది. కాని ఏమాత్రమైన యూనిఫారమ్‌గా వాడితే అన్యాయం తక్కువ జరుగుతుందని ఆ శాఖ నమ్మింది. ఆ శాఖ దాన్ని పుట్టించిన ప్రభుత్వంకంటే నయం. సెక్యులర్ స్టేటయిన మనదేశంలో రెలిజన్‌బట్టి మొనొగమి లా వర్తిస్తుంది. ఇలా ఎన్నో చెప్పొచ్చు మన నాన్‌యూనిఫార్మిటికి. అన్నట్టు పొద్దుపోయింది రేపు పైకథ చెప్తాను' అని చుట్టం కబుర్లనుంచి లేచాడు.

(ఇంకా ఉంది)



# బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా మజిలీ కథలు

కె.టి.యస్. శర్మ



[గతసంచిక తరువాయి]

## 7. పనికిరాని ఇండియన్ పి. హెచ్. డి కథ

'మర్నాడు ఎదురు బాల్కనీలో చీర కట్టుకోకుండా ఉత్త జాకెట్టు పరికిణీ లతో పచార్లు చేస్తున్న ప్రౌఢ సర్దారిణిని గోపాల్రావ్ తదేకంగా చూస్తుంటే చుట్టం అక్కడికి వచ్చి 'మొన్న నువ్వు చూసిన అబ్బాయికి మెడమీద పుట్టుమచ్చ ఉంది కదూ?' అని అడిగాడు.

'అవును. అతడి కథ తెలుసుకున్నారా?' అంటూ ఆత్రంగా అడిగాడు గోపాల్రావ్. ఇతగాడికి రిసెర్చిమీద ఎంత ఆసక్తి అని ఆశ్చర్యపోయాడు చుట్టం. ఎందుకంటె ఇంతకు పూర్వం వాళ్లింటికి వచ్చిన బ్రహ్మచారి కుర్రాళ్లు ఇదేపని చేస్తుండగా వాళ్లని చుట్టం తమాషాకి పలకరించి చూసాడు. వాళ్లు చెక్కు చెదరలేదు. వాళ్ల యోగసమాధి చెడలేదు. అందుకని చుట్టానికి గోపాల్రావ్ ని చూస్తే మచ్చటేసి కథ చెప్పడం మొదలు పెట్టాడు.

'ఆ పుట్టుమచ్చున్న అబ్బాయిపేరు రామనాథం. వాళ్లది తంజావూరు. అందుకని చాలా తెలివైనవాడు. అతను తను ఫలానా విషయంలో రిసెర్చి చెయ్యాలని నిర్ణయించుకున్నాక ఆ ఫీల్డులో అమెరికాలో, ఇంగ్లండులో రిసెర్చిచేస్తున్న పెద్ద తలకాయలన్నింటికి 'మీ పేపర్ల కాపీలు (రిప్రింట్సు) పంపండి' అని వ్రాసి సంపాదించి, అవి చదివి—

'నేను మీ పేపర్లు చదివాను. మీరు ఆ విషయంలో రిసెర్చి చెయ్యటానికి ఏం మిగిల్చినట్టు లేరు' అని ఉబ్బేస్తూ ఉత్తరాలు వ్రాసాడు. 'లేకేం ఉన్నాయి.' అని వాళ్లు కొన్ని సూచించారు. అవన్నీ చేసేసాడు. అవి చేసి 'నాకు రిజల్ట్సు ఇల్లా వస్తున్నాయి అల్లా వస్తున్నాయి మీ అభిప్రాయం ఏమిటం'టూ ఉత్తరాలు వ్రాసాడు.

అయ్య బాబోయి మనం గొప్పవాళ్ళమన్నమాట. మనం అంటే ఆ అబ్బాయికెంతగురి అన్న అభిప్రాయం వాళ్లకి కలిగించి ఆ పైన వాళ్లు రెవ్యూయర్సుగా ఉన్న ఫారిన్ జర్నల్సుకి పేపర్లు పంపించాడు. అవన్నీ అచ్చయ్యాయి. ఇల్లా ఓ పది పేపర్లు అచ్చేసి థీసిస్ వ్రాసి వాళ్లనే ఎగ్జామినర్సుగా చెయ్యమని తన గైడుతో చెప్పాడు. గైడుకి రామనాథంతో మొహమాటం ఉంది. ఎందుకంటె తన పేపర్లన్నింటిమీద గైడు పేరు పెట్టాడు రామనాథం. అందుకని గైడ్సు ప్రొఫెసరికి సిఫార్సు చేసాడు. ఆయనకి గైడుకి లావాదేవీలు ఉన్నాయి. రామనాథంచేత అన్ని పేపర్లమీద ప్రొఫెసరు పేరు పెట్టించాడు అతని గైడు. అందుకని ప్రొఫెసరు ఆ ఎగ్జామినర్సును ఒప్పుకుని ఆపేర్లు డైరెక్టరుకు సూచించాడు...డైరెక్టరుకి ప్రొఫెసరంటే చాలా అభిమానం. ఎందుకంటే ఆయన వాళ్ల డిపార్టుమెంటునుంచి ఏ పేపరచ్చయినా

దానిమీద డైరెక్టరుపేరు పెట్టిస్తాడు. అందుకని డైరెక్టరుగూడా ఒప్పుకున్నాడు. అంటే రామానాథం పేరుతోపాటు మరో మూడుపేర్లు కూడ అతని పేపర్లమీద ఉండటానికి ఒప్పుకున్నందుకు రామనాథం థీసిస్ సబ్మిట్‌చేసిన మూడునెలలో తన కనుకూలురైన ఎగ్జామినర్సువారిని, ద్వారా డిగ్రీని సంపాదించాడు. ఇండియాలో పి. హెచ్ డి. చెయ్యాలంటే ఇటువంటి తెలివి తేటలుండాలి. మరి నీకున్నాయా?'

'లేవండి' అన్నాడు గోపాల్రావ్.

'అయితే ఫారిన్ పోరామా' అన్నాడు సిద్దయ్య వరండాలో కడుగు పెడుతు.

'నేను కథ పూర్తిచేసేసరికి అతనే ఆ నిర్ణయం తీసుకుంటాడు గ్యారంటీ' అంటూ చుట్టం కథ కొనసాగించాడు.

'రామనాథం ఎంత తెలివైనవాడైనా విధికి తలవంచక తప్పలేదు డిగ్రీ తెచ్చుకోడానికి పనికొచ్చిన తెలివితేటలు ఉద్యోగం రావటానికి ఉపకరించలేదు. వాళ్ళు మొత్తం బరువుని తూచి దాన్ని మారకంరేటు సహాయంతో ఈక్వివలెంటు ఇండియన్ బరువుగా మార్చి పేపర్లమీద నాలుగుపేర్లుండబట్టి మొత్తం బరువుని నాలుగుపెట్టి భాగించారు. అందువల్ల రామనాథం తాలూకు పరిశోధనా భారం పేపర్ల రూపంలో 15 కిలోగ్రాములని తేల్చారు. అతని థీసిస్ బరువు 3 ఇండియన్ కిలోగ్రాములు. అందువల్ల గురుప్రభుత్వోద్యోగుల ఎన్నికశాఖ (గు.ప్ర.ఎ.శా) లెక్కల్లో రామనాథం రిసెర్చి బరువు 4.5 కిలోలు. రామనాథం వెళ్ళిన ప్రతి ఇంటర్వ్యూకి కనీసం వో అమెరికన్ డాక్టరేటు వచ్చేవాడు. అతగాడి థీసిస్ కనీసం వో అర్ధకిలో ఉండేది. అది అమెరికన్ థీసిస్ కదా. అందుకని ఇండియాలో దానిబరువు కనీసం 7.5 లోలు. అందుకని ఆ ఉద్యోగాన్ని అతగాడు గద్దలా తన్నుకు పోయేవాడు. మిఠాయిపొట్లం గద్ద తన్నుకుపోతే బిక్కమొహం వేసిన కుర్రాడిలా రామనాథం వెర్రిమొహం వేసేవాడు. కాని ఇంత చిన్న కారణానికి రామనాథం డిగ్రీ కాయితంతో సిగెరెట్టంటించకోలేదు. ఆ ఉద్యోగం వచ్చిన వాళ్ళందరూ ఇంతో అంతో నిజంగా శక్తిమంతులు. కాని తనకంటె జూనియర్ మూఢేశ్వర్ పదిరెట్లు గొప్పవాడని నిరూపింపబడి అతగాడు గద్దలా ఉద్యోగం తన్నుకుపోయినప్పుడు మాత్రమే అతనికా డిగ్రీమీద అంత అసహ్యం వేసింది.

జూ. మూఢేశ్వర్ గురించి మూడు ముక్కల్లో చెప్పటం కష్టం. అయినా ప్రయత్నిస్తాను అతడిండియాలో నేర్చుకున్నది మూడుముక్కలాట. అమెరికాలో నేర్చుకున్నది పోకర్. వాళ్ళ నాన్న మూఢేశ్వర్ - సీనియర్ ఒక మినిష్టరు అందుకని ఆ మినిస్ట్రీకి జూ. మూఢేశ్వర్ వారసుడు. ఇండియాలో వారసత్వపు హక్కులింకా పోలేదు. అతగాడు చదువుకున్నట్టూ, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసినట్లూ చూపించి ఆపైన ఎలక్షన్లో నిలబెట్టి గెలిపించాలి అని వాళ్ళ నాన్న ప్లాన్. అందుకని వాళ్ళబ్బాయికి తను ప్రో ఛాన్సులర్‌గా ఉన్న యూనివర్శిటిలో గబగబా ఎమ్మెస్సి డిగ్రీ ఇప్పించాడు. వడ్డించేవాడు మనవాడు కదా అని ఫస్టుక్లాసు కూడా ఇప్పించాడు. దానికి నిజం చెప్పాలంటే జూ. మూఢేశ్వరే విధంగాను బాధ్యుడు కాదు

ఎమ్మెస్సి అవగానే అతడిని గురుప్రభుత్వోద్యోగుల ఎన్నికశాఖ వారి వ్యక్తి పరీక్షకు పంపాడు. 'మా అబ్బాయి కాళ్ళ వేళ్ళ దగ్గర నుంచి నెత్తిమీద వెంట్రుకల దాకా శక్తిసామర్థ్యాలుతోనే నిండి ఉన్నాడు. కనుక అతన్ని తూచండి' అని చెప్పి చూసాడు సీ. మూఢేశ్వర్. ఈ రకం పోటిలో జూ. మూఢేశ్వర్ చాలామందిని వోడించగలడని వాళ్ళ నాన్న నమ్మకం. అయితే అదే ఉద్యోగం ఇంకో పెద్ద మంత్రిగారి బక్కపలుచటి అల్లుడికి వ్రాసిపెట్టింది కనుక ఇతగాడి సలహాను వాళ్ళు పాటించలేదు. పైగా బక్కపలుచటి అల్లుడు ఫారిన్ వెళ్ళొచ్చాడు.




అందుకని పెద్ద మూఢేశ్వర్ తన పుత్రరత్నాన్ని కొలంబో ప్లాన్‌లోనో, అమెరికా ప్రభుత్వం, భారత ప్రభుత్వానికి ప్రజలకిమ్మని ఇచ్చిన స్కాలర్‌షిప్పుల్లో ఒకదాంట్లోనో, అమెరికా పంపించి ఊరుకున్నాడు. ఈ పదవియాల్లో సామాన్య పౌరులనబడే అలగ జనం పై దేశాలకి వెళ్ళకుండా ప్రభుత్వం చాలా కట్టుదిట్టం చేసింది. అవి పెద్ద పెద్ద అధికారుల పిల్లలకి, వర్తకుల పిల్లలకి ఇస్తూ వారికి మనస్తాపం కలగకుండా జాగ్రత్త తీసుకుంటోంది.

అల్లా అమెరికాకి వెళ్ళిన జూ. మూఢేశ్వర్‌కి అక్కడేం చెయ్యాలో తెలియక పోకర్ నేర్చుకున్నాడు అతన్నేం చెయ్యాలో తెలియని విశ్వవిద్యాలయాధికారులు అతన్ని బయటికి పంపించారు. అప్పుడు భారత రాయబార కార్యాలయం వారు డిప్లొమాటిక్ ప్రెషర్ తీసుకువచ్చి అతగాడికి వో మారుమూల యూనివర్శిటిలో ఎడ్మిషన్ సంపాదించారు. అక్కడ చిరంజీవి మూఢేశ్వరుకి గైడుగా ఉండటానికి ఒప్పుకున్నవాడు చాలా తెలివైనవాడు అమెరికాలో ఉన్న కార్డ్‌బోర్డుల సైజుమీద థీసిస్ వ్రాయమన్నాడు. మూడేళ్ళపాటు రాత్రిళ్ళకి మాత్రమే పోకర్‌ని కేటాయించి కష్టపడి రిసెర్చి చేసి థీసిస్ సబ్మిట్ చేసాడు. అక్కడ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్సుతో బెడద లేదు. గైడు ఒప్పుకుంటే డిగ్రీ వచ్చినట్టే. అందుకని చి. మూఢేశ్వర్‌కి డిగ్రీ అతను తిరిగి స్వదేశం వెళ్ళిపోయే షరతుమీద 'ఇల్లాంటి కాండిడేటు మా యూనివర్సిటీ చరిత్రలో లేదు' అన్న టెస్టిమోనియల్ ఇచ్చి ఇండియా తోలే

వీరు?

ఇండియా వచ్చి తను సంపాదించిన విజ్ఞానంతో దేశ్సేవ చెయ్యాలని సంకల్పించి దానికి అనువుగా ఉండే పెద్దుద్యోగాలకి దరఖాస్తులు పడేసాడు. అందులో వో ఉద్యోగానికి రామనాథం ప్రత్యర్థిగా వచ్చాడు. యథావిధిగా తూకం జరిగింది. మనం ముందర చెప్పుకున్నట్టుగా రామనాథం శక్తి బరువు 45 ఇండియన్ కిలోలు. డా. మూఢేశ్వర్ థీసిస్ అమెరికన్‌ది. అది 3 కిలోలు తూగింది. అంటే దానికి ఇండియన్ ఈక్వివలెంటు 45 కిలోలు. అందుకని డా. మూఢేశ్వర్ రామనాథంకంటే పదిరెట్లు శక్తిమంతుడని నిర్ణయించి ఆ ఉద్యోగం అతనికిచ్చారు. డా. మూఢేశ్వర్ వ్రాసిన చెత్త పి. హెచ్. డి. థీసిస్ ఎల్లా అయిందో, ఒకవేళ అల్లాంటిది పి. హెచ్. డి. కి పనికి వచ్చినా స్పైన్సులో పి. హెచ్ డి. ఇవ్వటానికి ఎల్లా పనికి వచ్చిందో ఎంతాలోచించినా తెలియని రామనాథం జుట్టు పీక్కుని మతిస్థిమితం తప్పి తన ఇండియన్ డిగ్రీని తిట్టుకుని కసి తీరక ఆ కాయితం పెట్టి సిగెరెట్టు అంటించుకున్నాడు. నిన్న నువ్వు చూసిందదే. ఆరోజే అతని రిజల్ట్సు చెప్పారు. అంటే అంత వెంటనే చెప్పారా అని నోరు తెరవకు. డా. మూఢేశ్వర్ త్వరగా దేశ్సేవ చెయ్యగలందులకు ఆలస్యం లేకుండా చెప్పారు' అని ఆయన ముగించారు.

'ఈ మూఢేశ్వర్...వీడు...మా యూనివర్సిటీకి వచ్చి దేశభక్తి ఉన్నవాళ్లెవరు ఫారిన్ వెళ్లరాదంటూ లెక్చర్లిచ్చి తన కొడుకును పంపించాడా? రాస్కెల్! డబుల్ స్టాండర్డ్సు' అంటూ గోపాల్రావు పళ్లు కొరికాడు.

'ఇందుకనా నాయనా! నువ్వింండియాలోనే, పి. హెచ్. డి. చేస్తానని కూడా విడి చేస్తే! మనబాగు వేరు, దేశం బాగు వేరు. మనం మన బాగు చూసుకుని ఇతర్లు దేశం బాగు చూసుకునేటట్లు చెయ్యాలి.' అని దేశానికి, 'మన'కి మధ్య సిద్ధయ్య గీత గీసాడు. 'మన' వైపునుంచి ఆ గీత దాటి 'దేశం' వైపు వెళ్లనని గోపన్న మావయ్యకు ప్రమాణం చేసాడు. 'పిచ్చినాయన' అని ముద్దెట్టుకున్నాడు సిద్ధయ్య.

## నాల్గవ మజిలి

గోపన్న వాళ్ల మావ సిద్ధయ్యతో యూనివర్శిటీ యాత్రలు ముగించుకుని వాళ్లూర్లు జేరుకున్నాడు. అక్కడనుంచి అమెరికాలో ఉన్న యూనివర్సిటీల్లో పేరున్నవాటికి లేనివాటికి అప్లికేషన్సు పడేసాడు. ఈ లోపల ఖాళీగా ఉండటం ఎందుకని బ్రెయిన్ డ్రెయిన్‌మీద వ్యాసాలు వ్రాసి ఆంధ్రపత్రికకు, కొన్ని ఇంగ్లీషు పత్రికలకు పంపాడు. అందులో కొన్ని




అచ్చయ్యాయి. అవి చదివిన కొంత మంది ప్రొఫెసర్లు నవ్వుకోలేక చచ్చారు. 'బ్రెయిన్సుమి మనం, ఇండియాలో ఉంటె అవి డ్రెయినయి పోయాయంటాడేమిటీ కుర్రాడు! అసలు బ్రెయిన్సు బరువుకి డ్రెయిన్లో అడుక్కి దిగి ఆగిపోయాయి. చెత్తా చెదారం డ్రెయిన్స్పుంబడి కొట్టుకుపోయింది' అని పరస్పరం వీపులు తట్టుకున్నారు. అందులో ప్రొ. బోర్, ప్రొ. మేఘనాథ్ వాళ్లనుకున్న విషయం సంపాదకునికి ఉత్తరాలులో వ్రాసారు. డా. మూఢేశ్వర్ మాత్రం 'నిజంగా దేశభక్తి మరియు తెలివిగల భారతీయులు పై దేశాలకి వెళ్లి వాళ్ల రహస్యాలు కుణ్ణంగా తెలుసుకుని ఇండియా వచ్చి దేశ్సేవ చేస్తారు' అంటూ వ్రాసాడు. అతడు అమెరికానుంచి వచ్చాక ఇంటర్నేషనల్ హోటళ్లలో దిగిన అమెరికన్సుతో పోకరాడి ఇండియాకి అమెరికన్ డబ్బు సంపాదించి దేశ్సేవ చేస్తున్నాడు.

గోపాల్రావ్‌కి అమెరికన్ యూనివర్సిటీస్ నుంచి ఎన్నాళ్లకి జవాబు రాకపోతే ఆ ఖాళీ రోజుల్లో కవిత్వం వ్రాసాడు. దానిపేరు లాబ్‌చరిత్ర.

## 8. లాబ్‌చరిత్ర కథ

ఏలాబ్ చరిత్ర చూసినా
ఏమున్నది గర్వ కారణం
శాస్త్రజ్ఞుల చరిత్ర సమస్తం
పరదూషణ పరాయణత్వం
శాస్త్రజ్ఞుల చరిత్ర సమస్తం.
పరస్పరారోపణోద్యోగం
శాస్త్రజ్ఞుల చరిత్ర సమస్తం
విశేష ప్రచార పాడంబరం
బలవంతులు విజ్ఞుల జాతిని
బానిసలను కావించారు
పారసైటులు రిసెర్చి గైడులై
చరిత్రమున ప్రసిద్ధికెక్కారి.
చల్లారిన ఉత్సాహాలు
మరణించిన అంతరాత్మలు
(నెలకి రెండొందలాభై
రూపాయల సంపాదనా పరులు)
జె. ఆర్. ఎఫ్.ల హాహాకారాలు
లాబుల్లో మూలుగు తున్నవి.
టైపిస్టులు, మెకానిక్కులు
డైరెక్టర్లు, రిజిష్ట్రారులు
మినిష్టర్లు, అందరు కట్టిరి
రిసెర్చికి సజీవ సమాధి.
ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో
విద్యార్థుల జీవన మెట్టిది?
ప్రొఫెసరచ్చేసిన పేపరు కాదోయ్!
దాన్ని వ్రాసిన విద్యార్థెవడు?.

శ్రీ శ్రీని అనుకరిస్తూ అయిదు రోజులకి నాల్గులైన్లు చొప్పున వ్రాస్తూ వచ్చేసరికి ఇరవై నాలుగోలైను పూర్తయిన రోజున గోపాల్రావ్‌కి అమెరికన్ యూనివర్సిటీస్‌లో ఒకదాంట్లో ఫెలోషిప్ వచ్చింది. ఆ శుభవార్త నందించిన ఉత్తరాన్ని, తను వ్రాసిన కవితా ఖండాన్ని తన స్నేహితుడికి చూపించాడు.

అతను అమెరికాలో సెటిలయి పుట్టింటి మీద ప్రేమకొద్దీ, కొన్నిరోజా లుండ టానికి వచ్చాడు

అతనా పద్యాలు చదువుతునే 'అమ్మ బాబోయి ఇంకేమన్నా ఉందా !'అన్నాడు. గోపన్న ఏమిటి జ రి గిం దో తెలియక హడిలి పోయాను. నిలదొక్కుకుని 'నావల్ల ఏమన్నా అపరాధం జరిగిందా ?' అని స్నేహితుడ్నడిగాడు. ఆ స్నేహితుడు—

'అపరాధమా ! ఘోరాపరాధం జరిగింది. ఇవి నేను చూసాను కనుక సరిపోయింది. ఇంకెవరైనా చూస్తే ఏమన్నా ఉందా? ఇలాంటి పద్యాలు వ్రాస్తే, నువ్వు అమెరికన్ల దృష్టిలో కమ్యూనిస్టు వైపోతావు. అందుకని నిన్ను అమెరికా రానీయరు పోనీ అది ఫరవాలేదు. కాని నువ్వు నా స్నేహితుడవని తెలిస్తే, తిరిగి నన్నుకూడా రానివ్వరు. నీకింకా తెలియదేమో నువ్వు అమెరికా వెళ్ళాలంటే భగవద్గీతమీద బైబుల్ మీద ఖొరాన్‌మీద మొదలైన అన్నింటిమీద ప్రమాణం చెయ్యాలి; నువ్వు కమ్యూనిష్టువు కావని లసలలాంటి వాళ్ళతో నీకు పరిచయాలు లేవని. అందుకని ఈ పద్యాలు చింపేయి మీ ఇంటికి...ఆంధ్ర లాంటి పత్రికలొస్తుంటే తెప్పించడం మానెయ్యి. మీ ఇంట్లో కొడవలి సుత్తి ఉంటే వీధిలోకి పారెయ్యి' అంటూ ఆ స్నేహితుడు సలహా ఇచ్చాడు.

గోపాల్రావు ఎంత పొరపాటైపోయింది. ఇవింకా ఏ పత్రికకైనా పంపించాను కాను అని చెంపలు వేసుకుని ఆ కాయితాలు చింపేసి పాస్‌పోర్టుకి, వీసాకి అప్లైచేసాడు. వీసా అధికారులకి 'మా ఊళ్లో మొన్న ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థికి డిపాజిట్టు కూడా దక్కలేదు' అని వ్రాసాడు.

కొన్నాళ్ళకి వీసా వచ్చే సూచనలు కనిపించాయి కాని పాస్‌పోర్టు వచ్చే సూచనలు కనబడలేదు. అది వస్తేగాని వీరిసెక్షెంజి ప్రసక్తే లేదు. అందుకోసం గోపన్న వాళ్ళమావ ప్రయాణం కట్టారు.

**చివరి మజిలి**

**9. పాస్‌పోర్టు కథ**

గోపన్నకి అల్లుడిష్మానికు ఎన్నిసార్లు

# బ్రెయిన్ డ్రెయిన్

పాసుపోర్టాఫీసు చుట్టు ప్రదక్షిణలు చేసినా ఆఫీసరు పనితొందర్లో ఉండటం చేత అతన్ని చూడటం పడలేదు. ఒకరోజు ఆఫీసు బయట దిగాలుపడి కూర్చున్నవాళ్ళకి ఒక యువకుడు పాస్‌పోర్టుని పదేపదే చూసుకుంటూ, చూసినప్పుడల్లా కళ్ళ కద్దుకుంటూ, ముద్దు పెట్టుకుంటూ కనిపించాడు. గోపాల్రావ్ ధైర్యంచేసి అతనిదగ్గరకు వెళ్ళి 'అయ్యా దాన్నోసారి ముట్టుకుని చూడచ్చా? మీరు పుట్టడమే పాస్‌పోర్టులో పుట్టారా?' అని అడిగాడు.

'ఏం నీకు చాలా రోజులుగా పాస్‌పోర్టు దొరకటం లేదా?' అని నవ్వుతూ అడిగాడు.

'అవున'ని తలూపాడు గోపాల్రావ్.

'అయితే పూర్వం నాకో మహానుభావు డుపదేశించిన విధానం చెప్తాను జాగ్రత్తగా విను. నేను నీలాగే ఏన్నాళ్ళో దీనికోసం పడిగాపులు పడ్డాను. అయినా దొరకలేదు. ఒకరోజు ఒక యువకుడు పెద్దకారులో వచ్చి ఆఫీసరుగదిలో దూరుతుంటే అయ్యగారు బిజీగా ఉన్నారన్నాడు గుమాస్తా. అతన్ని పురుగును చూసినట్టు చూసి ప్రంట్రోతుని తోసుకు వెళ్ళి ఆఫీసర్ని చూసాడు. ఆ ప్యూనుకి గుమ్మాని కెదురుగా ఆగిన పెద్దకారుని చూస్తే ఆ లోపలకి దూసుకుపోతున్న యువకుడి నాపే ధైర్యం లేకపోయింది. అతను బయటికి వస్తూ పాస్‌పోర్టు తెచ్చుకున్నాడు. అప్పుడతన్ని నేను 'మీరు ప్రధానమంత్రిగారి కుమారులా సార్ !' అని అడిగాను. ఆ మహానుభావుడు నన్ను కూడా అతనికార్లో ఎక్కించుకుని కారు ఆఫీసుగేటు దాటగానే నేను ఇందాక నవ్వానే అలా గలగలమని అందంగా నవ్వాడు. ఆపైన జ్ఞానోపదేశం చేసాడు.

అతను చెప్పిందాని ప్రకారం గవర్నమెంటు ఆఫీసుల్లో ప్రొసీజర్ చాలా పొడుగు. దానిగుండా కాయితాలు ప్రవహిస్తుంటే ఎక్కడ పడితే అక్కడ అడ్డుపుల్లలు తగిలి కాయితాలు ఆగిపోతాయి. అవి తియ్యడానికి వచ్చేవాళ్ళుంటారు, వాటితో తొయ్యగల ధైర్యం ఉండాలి. మనలా చదువుకున్న బడుగువాయిలకి ధైర్యం ఉండదు. ఒకవేళ ధైర్యం ఉన్నా డబ్బు అంతగా ఉండదు అందుకే శతకోటి దరిద్రాలకి అనంతకోటి ఉపాయాలు అన్నారు. మామూలుగా ఆఫీసుల్లో ఆఫీసర్లు గుమాస్తాలకంటె నయం. వాళ్ళు మీరోగా ఉంటే, తేసి పోతారు. వీళ్ళు అలా బయటికి తేరు. ఆఫీసర్లకి పట్టు విడుపు తెలుస్తాయి. గుమాస్తాలకి పట్టు, చేతులు తడిపితే విడుపు తెలుస్తాయి. అందుచేత గుమాస్తాయి నికృచ్చి మనుష్యులు. వాళ్ళతో డీలింగు కష్టం, ఆఫీసర్లంతో అంతో మొహమాటస్తులు. వీళ్ళతో డీలింగు వాళ్ళతోకంటె నయం.

అందుకని మనం ఈ వీడాని ఎక్స్‌ప్లాయిట్ చెయ్యాలి. అవాళ్ళగంటె ముందరగా ఓ పెద్ద ప్రవేటుకారు అద్దెకు తీసుకుని, (అద్దెకిచ్చబడే ప్రైవేటు కార్లు సిటీల్లో కొల్లలు) ఆఫీసుకి దగ్గర్లో ఉన్న హోటలు నుంచి ఆఫీసరుకి ఫోను చెయ్యాలి. అప్పుడు చాలా ధైర్యంగా గంభీరంగా ఫోనులో మాట్లాడాలి. మనం చాలా గొప్పవాళ్ళమన్న అభిప్రాయం ఆఫీసరుకి కలిగించి మనతో పరిచయం అతనికే లాభం అన్న అభిప్రాయం అతనికి కలిగాక 'అయితే మీ రూములోకి డైరక్టుగా వచ్చేయమంటారా? థాంక్సు. ఇంకో అయిదు నిముషాల్లో అక్కడ ఉంటాను.' అని ఫోను పెట్టేసి ఓ ఖరీదైన సిగరెట్టు పెట్టె ఒకటి కొని ఆ ఆఫీసు మెట్లెక్కబోయేముందర, ఓ సిగరెట్టు వెలిగించాలి. (కాల్చినా కాల్చకపోయినా) మన అద్దెకారు పోర్టికోలో గుమ్మాని కడ్డంగా ఆఫీసులో వాళ్ళకి అది కనిపించేలా పెట్టించాలి.

ఖరీదైన కార్లలో ఎవరైనా వ్యక్తి అడ్డుపెట్టకుండా తిన్నగా తన గదిలోకి రానీయాలని ప్రతి ఆఫీసరు అంతఃపురకుడైన బంట్రోతుకి చెప్తాడు. అలాంటి నమ్మకమైన వాడినే తనగది ముందు కాపలాకి వేసుకుంటాడు. మామూలుగా ఖరీదైన కార్లల్లో వచ్చేవాళ్ళు రెండు రకాలు, మొదటిరకం ధనవంతులు. వీళ్ళు ఆఫీసర్లకి ఖరీదైన బహుమతు

లిచ్చి పనులు చేయించుకుంటారు. వీళ్ళని డైరెక్టుగా లోపలికి రానిచ్చే ఏర్పాటువల్ల ఆఫీసరు, ముట్టే బహుమతుల్ని గుమాస్తాల్లాంటి పెట్టీ పీపుల్తో పంచుకోవలసిన అవసరం ఉండదు. రెండోరకం ఇన్ఫ్లుయెన్సున్న వాళ్ళు. వీళ్ళు సాధారణంగా మంత్రుల కార్లలో లేక పెద్ద ఆఫీసర్ల కార్లలో వచ్చి ఆ రాకతోనే రాయసం ఒలకబోస్తారు. వీళ్ళకి కావలసిన పనులు చేసిపెడితే ప్రమోషన్లిప్పిస్తారు లేకపోతే వెయిట్సు అండ్ మెషర్సు డిపార్టుమెంటుకి ట్రాన్స్ఫర్లు చేయిస్తారు. ఈ రెండు రకాలవాళ్ళకి పనులు చెయ్యటం లాభమవడంచేత చేయకపోడం కొండొకచో ప్రమాదం అవటంచేత, పనులు చేయటానికే నిర్ణయించుకుని, అల్లా నిర్ణయించుకున్నాక ఏడుపు మొహంతోకంటే డిగ్నిఫైడుగా చేస్తే బావుంటుందని అల్లా పన్లుచేస్తారాఫీసర్లు. ప్రజలకి సేవ చెయ్యటమే తన కర్తవ్యం అని అందుకే తన్ని పబ్లిక్ సర్వెంటని అన్నారని వినయంగా చెప్పుకుంటాడు. వాళ్ళెవరైనా జోక్ వేస్తే నిర్మొహమాటంగా నవ్వుతాడు.

అందుకని మనం ఆఫీసులో అడుగుపెట్టగానే గుమాస్తాలు అడ్డనడ్డా వాళ్ళను తప్పించుకుని విదిలించుకుని ఆఫీసరు రూములోకి నడవాలి. వీడెవడో నిజంగా చాలా పెద్దవాడు లేకపోతే ఆఫీసరు రూములోకి ఎల్లా వెళ్తాడు అంత ధైర్యంగా అని అప్పుడు గుమాస్తాలు అధైర్యపడుతారు. ప్యూన్ పెద్ద కారు చూసాడు కనుక అడ్డుపెట్టడు. లోపలికి వెళ్ళాక మనకి గవర్నమెంటుద్యోగుల్లోను యం. పి. ల్లోను ఎవరైనా పెద్ద వాళ్ళు తెలిసి ఉంటే సరి తెలియకపోయినా తెలిసినట్టు మాట్లాడాలి. అల్లా కబుర్లు చెప్తూ మనం వచ్చిన పని చెప్పి సిగరెట్టు ఆఫర్ చెయ్యాలి. మనకి చేతకాకపోతే మలా కళ్ళని సహాయంగా తీసుకువెళ్ళాలి. ఇల్లా మనం కబుర్లు చెప్తుంటె ఆఫీసరు మన ఫైలు తెప్పించి పని పూర్తి చేస్తాడు. నీ చేతికి పాస్ పోర్టు స్వయంగా అందించి 'గ్లాడ్టుమీట్ యు' అని మనం బయటికి వస్తుంటే కుర్చీలోంచి లేచి నిలబడ్తాడు. మనం తొందరగా బయటపడాలి. లేకపోతే ప్రైవేటు కారుబిల్లు కంటే గుమాస్తాల చెయ్యి తడుపు చవుక అనిపించవచ్చు. మరి వస్తా! విష్ యు గుడ్లక్!' అంటూ ఆ పాస్ పోర్టు యువకుడు గోపాల్రావ్ దగ్గర సెలవు తీసుకున్నాడు.

రెండురోజుల్లో గోపన్న సిద్ధయ్య మావ పాస్పోర్టు సంపాదించారు ఆది పుచ్చుకుని ఇంటికి వచ్చి ఫారినెక్స్ఛేంజీకి అప్లై చేసారు. అక్కడ టైము ఎంత ఆవాలో అంత అయి కొంచెం కొసరుకూడా అయ్యాక డెబ్భై అయిదు రూపాయల ఫారినెక్స్ఛేంజిచ్చారు. అది దార్లో భోజనపు ఖర్చులకి సరిగ్గా సరిపోతుందని మరికొంచెం కావాలని వ్రాసాడు. 'అందరికి ఇంతే ఇస్తున్నాం. ఇంతకంటె ఎక్కువ కావాలంటే ఆర్థిక శాఖనుంచి అనుమతి సంపాదించాలని' వ్రాసారు.

'ఢిల్లీలో పనా? అయితే నేను చేసుకువస్తా'నని సిద్ధయ్య బయల్దేరాడు. ఆ తరువాత గోపన్న అమెరికా హోస్ట్రెలో జాల్లో చేరాడు.

(అయిపోయింది)


FDSADL 1374TE

దురదని తరవుండి!

# అమృతాంజన్ డెర్మల్ ఆయింట్మెంట్

ఎక్సిమా • తామర • గజ్జి

వీటిని సురక్షితంగా, శీఘ్రంగా, చక్కగా పోగొడుతుంది.

ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి.

